జనవాహిని

ప్రచురణ, తెలంగాణ, | సంపుటి -08 | సంచిక -49 శుక్రవారం -17-11-2023 | పేజీలు -4. | వెల రూ.2/-

మొన్న రష్మిక నేడు కాజల్

8లో

వచ్చే అయిదేళ్లలో

3 వేల కొత్త రైళ్లు

న్యూఢిల్లీ: రానున్న నాలుగయిదేళ్లలో మూడు వేల కొత్త రైళ్లను ప్రవేశపెట్టేందుకు ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ చెప్పారు.వీటివల్ల రైల్వేల ప్రయాణికుల సామర్థ్యం ప్రస్తుతమున్న 800 కోట్ల నుంచి వెయ్యి కోట్లకు పెరుగుతుందని వెల్లడించారు.రైళ్ల వేగాన్ని పెంచడం, నెట్‌వర్క్‌ను విస్తరించడం ద్వారా ప్రయాణ సమయాన్ని బాగా తగ్గించడం కూడా తమ శాఖ ప్రథమ లక్ష్యమని గురువారం ఆయన రైల్వే భవన్‌లో మీడియాకు తెలిపారు.ప్రస్తుతం 69 వేల కొత్త కోచ్‌లు అందుబాటులో ఉండగా, ఏటా 5 వేల కోచ్‌లు కొత్తగా తయారవుతున్నాయని రైల్వే వర్గాలు తెలిపాయి.

ధరణితో రైతులకే అధికారం ఇచ్చాం

- ధరణితోనే రైతుబంధు వస్తోంది
- కాంగ్రెస్ వస్తే మళ్లీ పట్వారీ వ్యవస్థ తప్పదు
- పైరవీకారులు, దళారులు కూడా వస్తారు మీ భూములను
- కాపాడుకుంటారా లేదా ఏ పార్టీ అయితే మేలు చేస్తుందో ఆలోచించాలి
- నిజామాబాద్ ప్రచారంలో సిఎం కెసిఆర్

నిజామాబాద్,నవంబర్16 **జనవాహిని**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ధరణి పోర్టల్‌తో రైతుల భూములు సేఫ్‌గా ఉన్నాయని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. మీ భూములను కాపాడుకునేందుకు మీ బొటనవేలికే ప్రభుత్వం అధికారం ఇచ్చిందని.. మరి ఈ అధికారాన్ని మీరు కాపాడుకుంటారా.. కాంగ్రెస్‌కు అప్పజెప్పి పొడగొట్టుకుంటారా.. అని కేసీఆర్ ప్రశ్నించారు. నిజామాబాద్ రూరల్ నియోజక వర్గంలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. ధరణి పోర్టల్ వల్ల రైతుల భూములు సేఫ్‌గా ఉన్నాయి. మీ భూములను కాపాడుకునేందుకు మీ బొటనవేలికి అధికారం ఇచ్చింది ప్రభుత్వం.

మీ భూమి హక్కు మార్చే అధికారం ముఖ్య మంత్రికి కూడా లేదు. ఈ అధికారం ప్రభుత్వం మీకు ఇచ్చింది. ఈ అధికారాన్ని మీరు కాపాడు కుంటారా..? కాంగ్రెస్ కు

- మిగతా 2లో పేజీలో

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దివాళాకోరు విధానాలు

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దివాళాకోరు విధానాలు
- పరిశ్రమల మూతతో కార్మికులకు కష్టాలు
- ప్రజల సమస్యలు పరిష్కారంలో నిర్లక్ష్యం
- బిజెపి తీరుతో మహిళలకు అన్యాయాలు

మండిపడ్డ సిపిఎం నేతలు

వివరాలు 2లో

కాంగ్రెస్? కావాలా? కరెంట్? కావాలా?

- దండుపాళ్యం బ్యాచ్ బయల్దేరింది
- కేసీఆర్?ను ఓడించేందుకు కుట్రలు పన్నుతోంది
- హస్తం పార్టీకి ఇప్పటికే ఎన్నో ఛాన్సులు ఇచ్చినం
- మళ్లీ ఇప్పుడొచ్చి మరో ఛాన్స్ అడుగుతున్నారు
- కరెంటు కావాలో.. కాంగ్రెస్ కావాలో ప్రజలు ఆలోచించుకోవాలి

వికారాబాద్?,నవంబర్16 **జనవాహిని**

ఎన్నికలు రాగానే కాంగ్రెస్, బీజేపీలు ప్రజలను ఆగమాగం చేస్తాయని.. ఓటు వేసేటప్పుడు ప్రజలు ఒక్కసారి ఆలోచించాలని మంత్రి కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.హస్తం పార్టీకి ఇప్పటికే ఎన్నో ఛాన్సులు ఇచ్చినా.. మళ్లీ ఇప్పుడొచ్చి మరో ఛాన్స్ అడుగుతున్నారని ఎద్దేవా చేశారు. ఈ క్రమంలోనే కేసీఆర్?ను ఓడించేందుకు కాంగ్రెస్ దండుపాళ్యం

మిగతా 2లో

కేసీఆర్?, మల్లారెడ్డి తోడు దొంగలు

- భూ కబ్జాలకు పాల్పడుతున్నారు
- తెలంగాణను కేసీఆర్? ఆగమాగం చేశారు
- డంపింగ్? యార్డు తరలింపునకు కోర్టు ఆదేశాలు ఇచ్చింది
- ఇప్పటివరకు సీఎం కేసీఆర్? పట్టించుకోలేదు
- జవహర్?నగర్? కార్నర్? మీటింగ్?లో రేవంత్? రెడ్డి విమర్శలు

హైదరాబాద్,నవంబర్16**జనవాహిని**

సిఎం కేసీఆర్?, మంత్రి మల్లారెడ్డి కలిసి మేడ్చల్?లో తోడు దొంగల్లా భూములను కబ్జా చేస్తున్నారని.. పీసీసీ అధ్యక్షుడు రేవంత్?రెడ్డి ఆరోపించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా జవహర్?నగర్, మేడ్చల్??లో కాంగ్రెస్? కార్నర్?? మీటింగ్?లో పాల్గొన్న రేవంత్?రెడ్డి.. బీఆర్?ఎస్?పై విమర్శలు గుప్పించారు. ప్రజలు కాంగ్రెస్? పార్టీకే ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో పేదలు బతికే పరిస్థితి లేదని.. పీసీసీ అధ్యక్షుడు రేవంత్?రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్?.. తెలంగాణను ఆగమాగం చేశారని విమర్శించారు. కాంగ్రెస్? పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా.. జవహర్?నగర్?లో నిర్వహించిన కార్నర్? మీటింగ్?లో రేవంత్? ప్రసంగించారు. ఇక్కడి ప్రజలకు కేసీఆర్ ఇచ్చిందేంలేదని.. జవహర్?నగర్ డంపింగ్ యార్డేనని ఎద్దేవా చేశారు. ఇక్కడి ప్రాంతంలోని డంపింగ్? యార్డు తరలింపునకు కోర్టు ఆదేశాలు ఇచ్చినా.. సీఎం కేసీఆర్? పట్టించుకోలేదని మండిపడ్డారు. సీఆర్?, మంత్రి మల్లారెడ్డి మేడ్చల్? జిల్లాలో.. తోడు దొంగల్లా భూ కబ్జాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.

నియోజకవవర్గంలో మల్లారెడ్డి పేదోళ్ల గుడిసెలు కూల్చి.. వారికి నిలువ నీడ లేకుండా చేశాడని దుయ్యబట్టారు. పేదలపై ప్రతాపం చూపే అధికారులు.. చెరువులను మింగిన మల్లారెడ్డిపై చర్యలెందుకు తీసుకోరని ఆగ్రహం వ్యక్తం చేశారు. చెరువుల పక్కన భూములు కొని.. చెరువులను మింగిన ఘనుడు మల్లారెడ్డి అని ఆరోపించారు. టికెట్లు అమ్ముకున్న మల్లారెడ్డికి.. కేసీఆర్ మళ్లీ ఎమ్మెల్యే టికెట్ ఇచ్చాడని దుయ్యబట్టారు. మరీ కేసీఆర్ ఎన్ని వందల కోట్లకు టికెట్ అమ్ముకున్నారని ప్రశ్నించారు.

- మిగతా 2లో పేజీలో

2లో

ప్రచారంలో దూకుడు పెంచిన కాంగ్రెస్

నేడు హైదరాబాద్‌కు రాహుల్ గాంధీ

ఏకబిగిన ఖమ్మం, వరంగల్‌లో ప్రచారం

కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదలకు వస్తున్న ఖర్గే

నెల రోజుల్లో బోథ్‌ను రెవెన్యూ డివిజన్ చేస్తా

- బీఆర్ఎస్ పార్టీ పుట్టిందే తెలంగాణ కోసం
- రైతుల సంక్షేమం కోసమే రైతు బంధు, రైతు బీమా
- కాంగ్రెస్ వస్తే కచ్చితంగా దళారీల రాజ్యం వస్తోంది
- రాష్ట్రంలో పోడు భూముల పట్టాలను పంపిణీ చేశాం
- ప్రజలు ఆలోచించి అభ్యర్థులకు ఓటు వేయాలి
- బోథ్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్

2లో

ధరణితో రైతులకే అధికారం ఇచ్చాం

(మొదటి పేజీ (తరువాయి)

అప్పజెప్పి పొడగొట్టుకుంటారా..? మీరు నిర్ణయం చేయాలి. రైతుబంధు డబ్బులు ఎలా వస్తున్నాయి.. మేం హైదరాబాద్‌లో విడుదల చేస్తే సెల్‌ఫోన్లు టింగ్ టింగ్‌మని మోగుతున్నాయి. బ్యాంక్‌కు వెళ్లి చూస్తే డబ్బులు మీ ఖాతాలో ఉంటున్నాయి. ఆ డబ్బులతో ఎరువులు, విత్తనాలు కొంటున్నారు. మరి ఇవాళ ధరణి ఎత్తేస్తే రైతుబంధు డబ్బులు ఎలా వస్తాయి. ఇవన్నీ పోతే వైకుంఠం ఆటలో పెద్ద పాము మింగినట్టు అవుతది అని కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్ రాజ్యం వస్తే మళ్లీ పైరవీకారులు, దళారులు వస్తరు. ఇప్పుడు ఎవరికి లంచం ఇవ్వకుండానే మీ ఖాతాలో డబ్బులు పడుతున్నాయి. కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చుడంటే మళ్లా భూ కబ్జాలు, పైరవీకారులు, పాత రిజిస్ట్రేషన్ పద్ధతి, పడిగాపులు పడి ఉండాలి, పట్టా కోసం ఏడాది తిరగాలి, దానికి ముట్టజెప్పేది ముట్టజెప్పాలి. ఇవన్నీ చూశాం. భూమి అమ్మితే, కొంటే ఆర్డీవో ఆఫీసుకు పోవాలి.. ఇచ్చేటోనికి ఇవ్వాలి. ఇవాళ ఆ బాధ లేదు.. ఇవాళ నిమిషాల్లో మ్యుటేషన్, రిజిస్ట్రేషన్ అయిపోతుంది. బాజప్త వెబ్‌సైట్‌లో వచ్చేస్తుంది. దాన్ని ఎవరూ కూడా కదిరలించలేరు. ఇలాంటి ధరణిని తీసేస్తరట. ఇంత క్లీన్‌గా ఉన్న వ్యవహారం మళ్లీ మురికి కుంటగా కావాల్నా..? ఇది పెద్ద ప్రమాదం. కాంగ్రెస్ పార్టీ వస్తే ఇవన్నీ ఎత్తేస్తామని వాళ్లు కుల్లా చెప్తున్నారు.. నిర్ణయం తీసుకోవాల్సింది ప్రజలు. కాబట్టి చర్చ పెట్టి ఏ పార్టీకి అధికారం ఇస్తే బాగుంటదని ఆలోచించాలి అని కేసీఆర్ సూచించారు. మనం కృష్ణా, గోదావరి నదుల మధ్య ఉన్నాం. కేసీఆర్ కంటే ఎత్తు, దొడ్డుగా ఉన్నోళ్లు సీఎంలు అయ్యారు. కానీ మంచినీళ్ల గురించి ఆలోచించలేదు.. తీసుకురాలేదు. ఎన్ని బాధలు పడ్డాం మంచినీళ్లకు. ఇప్పుడు ఆ బాధ లేదు. ప్రతి ఇంటికి నీళ్లు ఇస్తున్నాం. ఈ మాత్రం పని వారు ఎందుకు చేయలేదు. కేసీఆర్ కిట్ గురించి ఎవరూ



ఆలోచించలేదు. గర్భిణులను అమ్మ ఒడి వాహనం ద్వారా ఆస్పత్రికి తీసుకెళ్లి, కాన్పు అయ్యాక మళ్లా ఇంటి దగ్గర వదిలిపెడుతున్నాం. హాస్పిటల్‌కు డబ్బులు కట్టేది పోయి ఉల్టా గవర్నమెంట్ పైసలు ఇస్తుంది. దీంతో పేదలకు బాధ తప్పింది. కంటి వెలుగు ప్రోగ్రాం ద్వారా 3 కోట్ల మందికి పరీక్షలు చేసి 80 లక్షల మందికి కండ్లద్దాలు ఇచ్చాం. ఇవన్నీ మానవీయ కోణంలో చూశాం. సంపద పెరిగిన కొద్ది పంచుకుంటూ పోతున్నాం. ప్రజల సొమ్ము ప్రజలకే చెందాలని చెప్పి ఇన్ని కార్యక్రమాలతో ప్రజల ముందుకు వస్తున్నాం. దయచేసి ఇవన్నీ ఉండాల్నా.. పదేండ్లు పడ్డ శ్రమ వృథా కావాల్నా.. అద్భుతంగా అభివృద్ధి చెందిన ఈ రాష్ట్రంలో మళ్లీ పాత కథనే రావాల్నా..? ఇవన్నీ ఆలోచించాలి అని కేసీఆర్ సూచించారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ప్రజల నాయకుడు.. ఆయన ఇండి నిండా ఎప్పుడు చూసినా ప్రజలే ఉంటారని ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. ప్రజల పనులు చేసిపెట్టే ప్రజా నాయకుడిని భారీ మెజార్టీతో గెలిపించాలని కేసీఆర్ పిలుపునిచ్చారు. ఇక్కడ మంచిప్ప రిజర్వాయర్ పనులు జరుగుతున్నాయి. అది త్వరలోనే పూర్తవుతది. ఇజ్రాయెల్ టెకన్నాలజీతో మూడు ఎకరాలకు ఒక ఔట్‌లెట్ పెట్టి ఈ నీళ్లు తీసుకువస్తాం. ఈ ప్రాజెక్టు కింద బాల్కొండ, నిజామాబాద్ రూరల్ కలిసి ఉంది. అది పూర్తయితే ఈ రెండు నియోజకవర్గాలకు నీళ్లు వస్తాయి. ఆ రిజర్వాయర్ బాధితులు ఉంటే మంచి నష్టపరిహారం ఇద్దాం. ఈ విధంగా అన్ని కార్యక్రమాలు ప్రజల కోసం చేస్తున్నాం అని కేసీఆర్ తెలిపారు. బీడీ కార్మికులకు ఏ ప్రభుత్వం కూడా పెన్షన్ ఇవ్వలేదు. బీడీ కార్మికుల బాధలను కండ్లారా చూశాను. 16 రాష్ట్రాల్లో బీడీ కార్మికులు ఉన్నారు. బీడీ కార్మికులకు పెన్షన్ ఒక్క తెలంగాణలోనే ఇస్తున్నారు. కొత్త వారికి కూడా పెన్షన్ ఇస్తాం. రాష్ట్రం ఏర్పడ్డాక 103 డయాలసిస్ కేంద్రాలు నెలకొల్పాం. గతంలో మూడే సెంటర్లు ఉండే. కిడ్నీ రోగులకు కూడా 2 వేలు పెన్షన్ ఇచ్చి ఆదుకుంటున్నాం. పెన్షన్ అందుకుంటున్న వారంతా పేదోళ్లు కాబట్టి 5 వేలకు పెంచుతామని ఇటీవలే ప్రకటించానని కేసీఆర్ గుర్తు చేశారు. కేసీఆర్ బీమా చేపిస్తాం అని చెప్పినం. అందరికి చేపిస్తాం. గల్ఫ్ వలసపోయిన కుటుంబాలకు కూడా బీమా వర్తింపజేస్తాం. ప్రతి ఒక్కరికి బీమా వస్తది. కులం, మతం, జాతి అనే తేడా లేకుండా అందరూ సమానమని భావించి, ప్రజల అవసరాన్ని బట్టి వాళ్లకు చేసుకుంటూ పోతున్నాం. ఈ విధంగా మంచి పద్ధతుల్లో రాష్ట్రాన్ని

ఒక దరికి తెచ్చాం. మరి దాన్ని కాపాడాల్సిన అవసరం ఉంది. ఒక్క కేసీఆరే కొట్లడడు. మీరు కూడా కొట్లాడాలి. ఈ ఎలక్షన్లనో మీరే కొట్లాడాలి అని కేసీఆర్ పిలుపునిచ్చారు. వాళ కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపోవద్దు జాగ్రత్తగా ఆలోచించి ఓటేయాలి. గోవర్ధన్ ప్రజల నాయకుడు. ఆయన ప్రజా ఎమ్మెల్యే. ఆయన ఇంటి నిండా ఎప్పుడు చూసినా ప్రజలే ఉంటరు. ఎంత మంది వచ్చినా వారి పనులు చేసి పెడుతడు. సీనియర్ నాయకుడు.. మంచి నాయకుడు కాబట్టి పెద్ద మెజార్టీతో గెలిపించాలి. ఆయన కోరినటువంటి పనులను చేసి పెట్టే బాధ్యత నాది. అందులో ఏం ఇబ్బంది లేదు. మంచి నాయకుడిని గెలిపించాలని కోరుతున్నానని కేసీఆర్ కోరారు. కార్యక్రమంలో అభ్యర్థి బాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రచారంలో దూకుడు పెంచిన కాంగ్రెస్

హైదరాబాద్,నవంబర్16: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రచారంలో పాల్గొనేందుకు రాహుల్ గాంధీ మరోసారి తెలంగాణకు వస్తున్నారు. నవంబర్ 17న శుక్రవారం హైదరాబాద్ కు రానున్న రాహుల్ గాంధీ ఒక్కరోజే ఏకంగా 5 నియోజకవర్గాల్లో సుడిగాలి పర్యటనలు చేయనున్నారు. ఢిల్లీ నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకొని, అక్కడి నుంచి హెలికాప్టర్ లో ఉదయం 11 గంటలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా పినపాకకు చేరుకోనున్నారు. మధ్యాహ్నం 12 గంటల వరకు పినపాకలో రోడ్ షో కార్నర్ మీటింగ్ నిర్వహించనున్నారు. పినపాక నుంచి హెలికాప్టర్లో నర్సంపేటకు రాహుల్ గాంధీ చేరుకోనున్నారు. మధ్యాహ్నం రెండు నుంచి మూడు గంటల వరకు నర్సంపేటలో రాహుల్ గాంధీ ఉండనున్నారు. నర్సంపేట నుంచి రోడ్డు మార్గం ద్వారా వరంగల్ ఈస్ట్ నియోజకవర్గానికి చేరుకోనున్న రాహుల్ గాంధీ చేరుకోనున్నారు. వరంగల్ ఈస్ట్ లో సాయంత్రం నాలుగు గంటలకు రాహుల్ గాంధీ పాదయాత్ర చేయనున్నారు. వరంగల్ ఈస్ట్ నుంచి వెస్ట్ నియోజకవర్గానికి అక్కడి నుంచి రాహుల్ గాంధీ వెళ్తారు. సాయంత్రం 6:30 గంటలకు రోడ్డు మార్గం ద్వారా హైదరాబాద్ రాజేంద్రనగర్ రానున్నారు. రాజేంద్రనగర్ సమావేశం అనంతరం రాహుల్ గాంధీ ఢిల్లీ వెళ్లిపోనున్నారు. ఇకపోతే ఇదేరోజు హైదరాబాద్‌లో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా పర్యటించనున్నారు. ఈ మేరకు రాష్ట్ర కాంగ్రెస్ నేతలు అన్ని ఏర్పాట్లు చేశారు. ఉదయం 10 గంటలకు బెంగుళూరు నుంచి ప్రత్యేక విమానంలో ఖర్గే బేగంపేట ఎయిర్ పోర్ట్‌కి ఖర్గే చేరుకొనున్నారు. ఉదయం 11 గంటలకు ఖర్గే గాంధీ భవన్‌కు చేరుకొని.. 11 గంటలకు కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల చేయనున్నారు. సాయంత్రం 4 గంటలకు కుత్బుల్లాపూర్ మున్సిపల్ గ్రౌండ్ బహిరంగ సభలో ఖర్గే పాల్గొననున్నారు. సమావేశం తర్వాత హైదరాబాద్ లోనే ఖర్గే బస చేసే అవకాశం ఉంది. ఎల్లుండి ఉదయం 10.30 గంటలకు తిరిగి ఖర్గే బెంగళూరుకు వెళ్లనున్నారు.

నెల రోజుల్లో బోథ్‌ను రెవెన్యూ డివిజన్ చేస్తా

బోథ్,నవంబర్16 బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని ఊరూవాడ వెళ్లి కార్యకర్తలు ప్రజలకు వివరించాలని బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ సూచించారు. ఆనాడు తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ చచ్చుడో అన్నట్లు పోరాటం చేశానని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పార్టీ పుట్టిందే తెలంగాణ కోసమని మరోసారి తెలిపారు. నిజామాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గంలో జరిగిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని.. ప్రసంగించారు. ఈసారి ఎన్నికల్లో బీఆర్?ఎస్ గెలవగానే నెల రోజుల్లో బోథ్‌ను రెవెన్యూ డివిజన్ చేస్తానని సీఎం కేసీఆర్ మాట ఇచ్చారు. రైతులకు 24 గంటల కరెంటు కన్నా 3 గంటల కరెంటు సరిపోతుందని పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి అంటున్నారని విమర్శించారు. రైతుబంధు దుబారా అని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారని ధ్వజమెత్తారు. రైతుల సంక్షేమం కోసమే రైతు బంధు, రైతు బీమా అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ధరణి ని బంగాళాఖాతంలో కలిపేస్తామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అంటున్నారని సీఎం కేసీఆర్ గుర్తు చేశారు. ఇప్పుడు ధరణిని తీసేస్తే రైతు బంధు, ధాన్యం డబ్బులు ఎలా వస్తాయని ఓటర్లను ప్రశ్నించారు. కాంగ్రెస్ వస్తే కచ్చితంగా దళారీల రాజ్యం వస్తోందని హెచ్చరించారు. ఈ పోర్టల్ వల్ల రైతులు గడప దాటకుండానే ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామని హర్షించారు. అలాగే బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రంలో పోడు భూముల పట్టాలను పంపిణీ చేశామని వివరించారు. ప్రజలు ఆలోచించి అభ్యర్థులకు ఓటు వేయాలి.

ఎన్నికల్లో ప్రజలు గెలవాలి. అందుకు ప్రజలకు ఉన్న ఏకైక ఆయుధం ఓటు. 1964 ఉద్యమంలో 400 మందిని కాంగ్రెస్ కాల్చి చంపింది. ఆ తర్వాత తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత చెరువుల్లో పూడిక తీసి.

. భూగర్భ జలాలు పెంచేందుకు కృషి చేశాం. కానీ కాంగ్రెస్ 58 ఏళ్ల పాలనలో ప్రజలను ఇబ్బందులకు గురి చేసింది. వారి పాలనలో కరెంటు, నీటి కష్టాలు ఉండేవి. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత సాగునీటిపై పన్నును రద్దు చేశామని తెలిపారు.కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చి పదేళ్లు అయిందని సీఎం కేసీఆర్ అన్నారు. దేశవ్యాప్తంగా 157 వైద్య కళాశాలలు ఏర్పాటు చేస్తే ఒక్కటి కూడా రాష్ట్రానికి ఇవ్వలేదని దుయ్యబట్టారు. కేంద్రం ఒక్క సైనిక పాఠశాలను కూడా రాష్ట్రానికి కేటాయించలేదన్నారు. శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిస్తే బోథ్ నియోజకవర్గంలో కుట్టి రిజర్వాయర్‌ను నిర్మిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ హయాంలో పింఛను రూ.200.. అలాంటి పింఛన్‌ను బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చి రూ.2000 చేసిందని పేర్కొన్నారు.

కేసీఆర్?, మల్లారెడ్డి- తోడు దొంగలు

(మొదటి పేజీ (తరువాయి)

జవహర్ నగర్ డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కేసీఆర్ లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కుంగిందని.. తెలంగాణను ఆగం చేసిన కేసీఆర్?ను పొలిమేరలు దాటే వరకు తరమాలని ప్రజలను కోరారు. మేడ్చల్?కు.. రాష్ట్రప్రభుత్వం తెస్తామన్న ఐటీ పార్కు ఎక్కడికి పోయిందని ప్రశ్నించారు. ముదిరాజ్‌లకు ఒక్కసీటు కూడా కేసీఆర్ ఇవ్వలేదని తెలిపారు. బీఆర్?ఎస్? పదేళ్లు అధికారంలో ఉన్నా మేడ్చల్?కు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. మేడ్చల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ హయాంలో జరిగిందే తప్ప బీఆర్?ఎస్? చేసిందేం లేదని విమర్శించారు. కాంగ్రెస్? అధికారంలోకి రాగానే.. మేడ్చల్?కు డిగ్రీ కాలేజీ, వందపడకల హాస్పిటల్ తెస్తామని హామీ ఇచ్చారు. పేదల

ప్రభుత్వం రావాలంటే.. దొరల రాజ్యం కూలాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కేసీఆర్?ను గద్దె దింపే సమయం ఆసన్నమైందన్నారు. కాంగ్రెస్ పార్టీకే ఓటు వేసి గెలిపించాలని.. ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్? అధికారంలోకి రాగానే.. సోనియా గాంధీ ప్రకటించిన ఆరు హామీలను అమలుచేసి తీరుతామన్నారు. సీఎం కేసీఆర్?,

మంత్రి మల్లారెడ్డి మేడ్చల్? జిల్లాలో తోడు దొంగల్లా భూ కబ్జాలకు పాల్పడుతున్నారు. మేడ్చల్?కు.. రాష్ట్రప్రభుత్వం తెస్తామన్న ఐటీ పార్కు ఎక్కడికి పోయింది. ఇక్కడి ప్రజలకు కేసీఆర్ ఇచ్చిందేంలేదు.. జవహర్?నగర్ డంపింగ్ యార్డే. తెలంగాణను ఆగం చేసిన కేసీఆర్?ను పొలిమేరలు దాటే వరకు తరమాలని అన్నారు. మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కేసీఆర్?.. ఏ హామీని నెరవేర్చలేదు. మంత్రి మల్లారెడ్డి ఇంజినీరింగ్? కాలేజీలకు, విశ్వవిద్యాల యానికి అనుమతి ఇచ్చాడు.. కానీ మేడ్చల్?లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు మాత్రం అనుమతి ఇవ్వలేదు. ఎందుకుంటే పేద పిల్లలు చదువుకుని.. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తారని కేసీఆర్?కు భయం పట్టుకుందని అన్నారు.

కాంగ్రెస్? కావాలా? కరెంట్? కావాలా?

(మొదటి పేజీ (తరువాయి)

బ్యాచ్ బయల్దేరిందని.. కరెంటు కావాలో..

కాంగ్రెస్ కావాలో ప్రజలు ఆలోచించుకోవాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్? పాలనలో రాష్ట్రంలో 24 గంటల కరెంట్ ఇస్తున్నామని బీఆర్?ఎస్? కార్యనిర్వాహక అధ్యక్షుడు, మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. కరెంట్‌పై రేవంత్‌కు అనుమానం ఉంటే విద్యుత్? తీగలను పట్టుకోవాలని చురకలంటించారు. కరెంట్‌పై మాట్లాడే అర్హత కాంగ్రెస్ నేతలకు లేదన్నారు. ఈ క్రమంలోనే గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తాగు నీటి సమస్య ఉండేదని.. బీఆర్?ఎస్? పాలన లో కరెంట్ సమస్య, తాగు నీటి సమస్యలు పరిష్కరించుకున్నామని స్పష్టం చేశారు. వికారాబాద్?లో నిర్వహించిన బీఆర్?ఎస్? రోడ్? షోలో ఆయన పాల్గొని పార్టీ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వికారాబాద్ నియోజకవర్గ ప్రజలు నాలుగు విషయాలను ఆలోచించాలని కేటీఆర్ కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వికారాబాద్?లో ఎవరైనా చనిపోతే.. స్నానం చేయడానికి నీళ్ల కోసం కరెంటు లేదని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డికి 24 గంటల కరెంట్ కనిపించడం లేదన్న మంత్రి.. కాంగ్రెస్ నాయకులంతా వికారాబాద్ వచ్చి కరెంటు తీగలు పట్టుకొని చూడాలన్నారు. తెలివి తక్కువ హస్తం నేతల చేతుల్లో రాజ్యం పెట్టొద్దన్న కేటీఆర్?.. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కరోనా వల్ల, కాంగ్రెస్ కేసుల వల్లే జాప్యం అవుతుందని స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే ఎన్నికలు రాగానే కాంగ్రెస్, బీజేపీలు ప్రజలను ఆగమాగం చేస్తాయని కేటీఆర్ విమర్శించారు. ఓటు వేసేటప్పుడు ప్రజలు ఆలోచించాలని సూచించారు. హస్తం పార్టీకి ఇప్పటికే 11 ఛాన్సులు ఇచ్చారని.. అయినా మళ్లీ ఇప్పుడొచ్చి ఒక ఛాన్సు అడుగుతున్నారని ఎద్దేవా చేశారు. 11 అవకాశాలిచ్చినప్పుడు ఏం చేయలేని దద్దమ్మలకు, మరో ఛాన్స్? ఎందుకివ్వాలని నిలదీశారు. కరెంటు కావాలో.. కాంగ్రెస్ కావాలో వికారాబాద్ ప్రజలు ఆలోచించుకోవాలన్నారు.కేసీఆర్ పాలనలో 24 గంటల కరెంట్ ఇస్తున్నాం. కరెంట్‌పై రేవంత్‌కు అనుమానం ఉంటే విద్యుత్ తీగలను పట్టుకోవాలి. కరెంట్‌పై మాట్లాడే అర్హత కాంగ్రెస్ నేతలకు లేదు. గత కాంగ్రెస్ హయాంలో తాగునీటి సమస్య ఉండేది. బీఆర్?ఎస్ పాలనలో కరెంట్ సమస్య, తాగు నీటి సమస్యలు పరిష్కారం అయ్యాయి. ఓటు వేసేటప్పుడు ప్రజలు ఆలోచించాలి. కాంగ్రెస్‌కు 11 ఛాన్సులు ఇచ్చారు.. మళ్లీ ఇప్పుడొచ్చి మళ్లీ ఒక ఛాన్సు అడుగుతున్నారు. కరెంట్ కావాలో.. కాంగ్రెస్ కావాలో ప్రజలు ఆలోచించుకోవాలని అన్నారు. డిసెంబర్ తర్వాత 4 కొత్త పథకాలు వస్తున్నాయని.. కోడళ్లందిరికి రూ.3 వేల సాయం అందిస్తామని కేటీఆర్ పేర్కొన్నారు. తెల్లరేషన్ కార్డుదారులందరికీ సన్నబియ్యం ఇస్తామని తెలిపారు. ప్రతి కుటుంబానికీ రూ.5 లక్షల జీవిత బీమా, రూ.400కే గ్యాస్ సిలిండర్ ఇస్తామన్నారు. తెలంగాణకు ఉన్న ఏకైక గొంతు కేసీఆర్ అని.. ఆయనను ఓడించేందుకు కాంగ్రెస్ దండుపాళ్యం బ్యాచ్ బయల్దేరిందని ఎద్దేవా చేశారు. కర్ణాటకలో కాంగ్రెస్‌ను గెలిపించి రైతులు బాధపడుతున్నారన్న కేటీఆర్?.. మనం ఆ తప్పు చేయొద్దని, డిసెంబర్ 3న కేసీఆర్‌ను గెలిపించుకుందామని పిలుపునిచ్చారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దివాళాకోరు విధానాలు

విజయవాడ,నవంబర్16: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలతో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడటం ద్వారానే వారికి న్యాయం జరుగుతుందని పలువురు వక్తలు అన్నారు. విజయవాడ సింగ్‌నగర్లోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో జరిగిన సిపిఎం ప్రజారక్షణ భేరి బహిరంగ సభలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాట్లాడారు.కేంద్రంలో బిజెపి తీరువల్ల మహిళలకు న్యాయం జరగడం అనేది మిధ్యగా మారిందని, వారి హక్కులను పూర్తిగా హరించి వేస్తున్నారని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.పుణ్యవతి అన్నారు. చట్టసభల్లో మహిళలకు హక్కులు కల్పించకుండా ఎన్నికల్లో లబ్ధి కోసం మోసం చేస్తున్నారని అన్నారు. రాజకీయానికి అర్థం ఓట్లు, సీట్లు అని చెప్పే వారికి సిపిఎం భారీ ప్రదర్శన ఒక హెచ్చరిక అన్నారు. ఈ సందర్భంగా 'ఒక్కరోజైనా, ఒక్కనాడైనా కమ్యూనిస్టుగా బతుకు నేస్తమా' అనే పాటపాడి కార్యకర్తలను ఉత్సాహపరిచారు. ప్రజలకు అనుకూలంగా

ఉండే మీడియాను చూసినా, వామపక్ష భావాలను చూసినా బిజెపికి వెన్నులో వణుకుపుడుతుందని, న్యూస్ క్లిక్‌పై దాడి అందులో భాగమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను అధికారంలోకి వస్తే రెండుకోట్ల మందికి ఉద్యోగాలు ఇస్తానని మోడీ చెప్పారని ఇద్దరికి కూడా ఇవ్వలేదని అన్నారు. ప్రభుత్వ రంగ కంపెనీలను నాశనం చేస్తూ ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెడుతోందని అన్నారు. విశాఖ స్టీలును కాపాడుకోవడం కోసం వేయి రోజులుగా కార్మికులు పోరాడుతున్నారని, ఇదే స్ఫూర్తితో సాగితే ప్రైవేటీకరణను అడ్డుకోవచ్చని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న తీరుతో రాష్ట్రంలో ఎవరూ ప్రశాంతంగా బతకడం లేదని, కష్టాలు, ఇబ్బందులు, ఉపాధి లేమితో కుటుంబాలు గడవడమే ఇబ్బందిగా మారిందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఏ.గఫూర్ అన్నారు. రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రజలను పట్టించుకోని అసమర్థ పాలన చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కరువు, పనులు లేక వేలమంది ప్రజలు వలసలు పోతుంటే వారికి ఉపాధి కల్పించాల్సిన సిఎం, వ్యవసాయశాఖ మంత్రి ఇంతవరకు ఉపాధి హామీ పనుల కల్పనపై దృష్టి పెట్టలేదని తెలిపారు. వర్షపాతం ఆధారంగా కరువును నిర్ధారించే పనికిమాలిన పాలకులు నేడు రాష్ట్రంలో ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీ కార్మికులకు జీతాలు లేవని, కేంద్రం ఇచ్చిన నిధులనూ స్థానిక సంస్థలకు ఇవ్వకుండా రాష్ట్రం వాడేసుకుందని తెలిపారు. స్కీము కార్మికులకు తెలంగాణ కంటే ఎక్కువ వేతనాలు ఇస్తామని నాలుగున్నరేళ్లు గడుస్తున్నా ఇంతవరకు పెంచలేదని విమర్శించారు. ప్రధాని మోడీ పంచాయతీ కార్మికుల కాళ్లు కడిగారని, ఒక్కరికీ న్యాయం చేయలేదని అన్నారు. ఆప్కాస్ పేరుతో మున్సిపల్ కార్మికులకు అన్యాయం చేస్తున్నారని, విఆర్ఎలు, విఆర్ఒలు, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది ఒక్కరికీ న్యాయం జరగలేదని తెలిపారు. జిపిఎస్ పేరుతో ప్రభుత్వ ఉద్యోగులు, ఎన్‌జిఒలకు తీరని ద్రోహం చేసిందని అన్నారు. ఒపిఎస్ స్థానంలో సిపిఎస్ తెచ్చారని, ఇప్పుడు తీసుకొచ్చిన జిపిఎస్ అన్యాయంగా ఉందని పేర్కొన్నారు. హక్కుల కోసం ధర్నాలు, ప్రదర్శనలు, నిరసనలు చేయడానికి కూడా ఈ ప్రభుత్వం అంగీకరించడం లేదని పేర్కొన్నారు. ఎవరికైనా ఓపికకు ఒక హద్దు ఉంటుందని, కార్మికవర్గం తిరగబడే పరిస్థితిని తెచ్చుకోవద్దని హెచ్చరించారు. వారి తరపున పోరాడటం కమ్యూనిస్టుల హక్కని అన్నారు. రాష్ట్రంలో 50 లక్షల మంది ఉన్న అసంఘటిత రంగ కార్మికులకు ఇంతవరకు కమిటీ వేయలేదని, ఉన్న చట్టాలనూ కేంద్రం నిర్వీర్యం చేస్తుంటే రాష్ట్రం వంతపాడుతోందని పేర్కొన్నారు. చట్టసభల్లో అధికారం కోసం కొట్టుకోవడం, తిట్టుకోవడం తప్ప ప్రజల గురించి చర్చలేకుండా పోయిందని పేర్కొన్నారు. కేంద్రం అన్యాయం చేస్తున్నా, అరెస్టు చేయించి జైల్లో పెట్టించినా నోరెత్తని చంద్రబాబు నాయుడు రాష్ట్ర

హక్కులను ఏమి కాపాడుతారని ప్రశ్నించారు. ÷ాష్ట్రంలో ముదనష్టపు పాలన సాగుతోందని, పరిశ్రమలు లేవని, ప్రాజెక్టులు పూర్తిచేయడం లేదని, రాజధాని అంశమే లేకుండా చేస్తున్నారని సిపిఎం సీనియర్ నాయకులు పి.మధు అన్నారు. బిజెపికి అంటకాగుతున్న వైసిపి, టిడిపి, జనసేన ప్రజల బాధలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. కరువు ప్రాంత ప్రజలను ఆదుకునేందుకు ఇంతవరకు ఎటువంటి చర్యలూ తీసుకోలేదని పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల్లో ప్రజల హక్కులను కాలరాస్తూ అక్కడి భూములను అదానీ, అంబానీలకు కట్టబెడుతున్నారని ఆగ్రహించారు. ఉపాధి లేదని, దేశంలో ఇప్పటి వరకు ఐదు లక్షల పరిశ్రమలు మూతపడ్డాయని, కార్మికులకు పనిలేకుండా పోయిందని అన్నారు. రాష్ట్రంలో మోడీని ప్రశ్నించాల్సిన చంద్రబాబు జైలు నుండి విడుదల సమయంలో బిజెపికి అభినందనలు చెబుతున్నారని, ఇదెంతవరకు న్యాయమని ప్రశ్నించారు. ద్రోహం చేస్తున్న బిజెపిని వెనకేసుకొస్తున్న చంద్రబాబు తీరు సరికాదన్నారు.

బహుజన వాదం బలపడాలి

- బహుజనులందరూ బిఎల్ఎఫ్ కు మద్దతు ఇవ్వండి

- కామారెడ్డి నియోజకవర్గ అభ్యర్థి సిరిగదా సిద్దరాములు

కామారెడ్డి నవంబర్ 16 (జనవాహిణి)బహుజన వాళ్ళ వినిపించవలసిన అవసరం వచ్చిందని కామారెడ్డి నియోజకవర్గం నుండి బిఎల్ఎఫ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సిరిగదా సిద్ద రాములు అన్నారు. గురువారం బీబీపేట్ మండల కేంద్రంలో బిఎల్ఎఫ్ ఎన్నికల కార్యాలయం లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కామారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గం నుండి బిఎల్ఎఫ్ అభ్యర్థి గా పోటీ చేస్తున్నా నాకు కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు, కామారెడ్డి నియోజకవర్గంలో దోరలకు బహుజన్ల కు మధ్య పోటీ జరుగుతుందన్నారు. త్వరలో నోట్లు ఇచ్చి ఓట్లు కొంటున్నారని, బహుజన నాయకులకు నోట్లు ఇచ్చి ఓట్లు కొనే శక్తి లేదని మాటపై నిలబడి మాట నిలుపుకొనే వ్యక్తిత్వం ఉన్న వారన్నారు. ప్రస్తుతం కామారెడ్డి నియోజకవర్గంలో బహుజనవాదం వినిపించవలసిన అవసరం ఉందన్నారు. గత కొన్ని సంవత్సరాల నుండి బహుజన రాజ్యం రావాలని పోరాడుతున్నామని బహుజన రాజ్యం కోసమే బిఎల్ఎఫ్ రాజకీయంగా పోటీ చేస్తుంది అన్నారు. బిఎల్ఎఫ్ కు ప్రతి బహుజన్లు సహకరించి గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. బిఎల్ఎఫ్ గెలిస్తే బహుజనవాదం గెలిచినట్లేనన్నారు

గెలిచే వ్యక్తికి ఓటు వేసి గెలిపించాలన్నారు. బీడీ కార్మికుల కోరిక మేరకే తాను ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో, బిఎల్ఎఫ్ రాష్ట్ర నాయకులు, యం, ఆంజనేయులు, బిఎల్ఎఫ్ కామారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థి, జీవిత భాగస్వామి, సిరిగాద సబిత, బిఎల్ఎఫ్ బీబీ పేట్, మండల కన్వీనర్ చంద్ర కాంత్ రెడ్డి, తలరి స్వామి, కృష్ణ స్వామి, నందు ,దోమకొండ మండల కన్వీనర్,జి,రాజాశేఖర్, రఘుపతి రెడ్డి, స్తైయ్యద్, గురుమూర్తి, నాంపల్లి, తదితరులు ఉన్నారు

అవినీతి రహిత, సుస్థిర పాలన కోసం ఓటు వేయండి

- బీజేపీ కామారెడ్డి అసెంబ్లీ అభ్యర్థి కాటిపల్లి వెంకట రమణ రెడ్డి

కామారెడ్డి నవంబర్ 16 (జనవాహిణి) కామారెడ్డి మండలం ఈశ్రీజివాడి గ్రామంలో బీజేపీ కామారెడ్డి అసెంబ్లీ అభ్యర్థి కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ప్రచారం నిర్వహించడం జరిగింది. అనంతరం గ్రామానికి చెందిన 27 మందికి బీజేపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.ఈ సందర్భంగా బీజేపీ కామారెడ్డి అసెంబ్లీ అభ్యర్థి కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రచారంలో 6 గ్యారెంటీ ల గురించి చెప్తున్న కాంగ్రెస్ నాయకులు ఎన్నికల తర్వాత గెలిచిన ఎమ్మెల్యే లు పార్టీ మారరు అని గ్యారెంటీ ఇవ్వగలరా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్ కి ఓటు వేసినా బిఆర్ఎస్ కి ఓటు వేసినట్టే అని అన్నారు. కేసిఆర్ పాలన పై విసిగిన ప్రజలు బీజేపీ వెంట ఉన్నారని, అవినీతి రహిత, సుస్థిర పాలన కోసం కమలం పువ్వు గుర్తుకి ఓటు వేయాలని సూచించారు.

భూ భకాసులు వస్తున్నారు ఓటు వేసే ముందు మన భూములను గుర్తుంచుకోండి

- కామారెడ్డి బీజేపీ అభ్యర్థి కాటిపల్లి వెంకట రమణ రెడ్డి

కామారెడ్డి నవంబర్ 16 (జనవాహిణి)కామారెడ్డి మండలం గూడెం గ్రామంలో కామారెడ్డి బీజేపీ అభ్యర్థి కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కామారెడ్డి బీజేపీ అభ్యర్థి కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ కామారెడ్డి పరిసర ప్రాంతాల్లో ఉన్న విలువైన భూములపై కన్నేసిన భూ భకాసులు వస్తున్నారనీ , ఓటు వేసే ముందు మన భూములను గుర్తుంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. కేసిఆర్ , రేవంత్ రెడ్డి కామారెడ్డి నుండి ఎందుకు పోటీ చేస్తున్నారు సమాధానం చెప్పాలనీ, వాళ్ళకి కామారెడ్డి అభివృద్ధి విషయంలో చిత్తశుద్ధి లేదనీ అన్నారు. గత 5 సంవత్సరాలుగా ప్రజల వెంటే ఉన్న తనను గెలిపిస్తే ఎల్లవేళలా కామారెడ్డి ప్రజలకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.

టాటా కంపెనీ వారిచే వాణి హై స్కూల్ లో వ్యాసరచన పరీక్ష ప్రతిభ చాటిన విద్యార్థులకు మేడల్స్, సర్టిఫికెట్స్ అందజేసిన ప్రిన్సిపల్ ఖయ్యూం

పెద్దపల్లి:రామగిరిబీ(జనవాహిని రిపోర్టర్ రమేష్)

సెంటినరీ కాలనీ వాణి హైస్కూల్లో గురువారం రోజున టాటా కంపెనీ వారిచే విద్యార్థులకు వ్యాసర పరీక్షను నిర్వహించారు వీరిలో సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులు పాల్గొన్నారు ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలుగా ఎంపిక చేశారు సీనియర్ విద్యార్థుల్లో మొదటి బహుమతి శ్రీనిత్య , గోల్డ్ మెడల్, రెండవ బహుమతి, నేహా ,సిల్వర్ మెడల్, మూడవ బహుమతి, లోకేష్ , బ్రోంజ్ మెడల్, జూనియర్ విద్యార్థుల్లో మొదటి బహుమతి, జాగృత్ గోల్డ్ మెడల్ రెండో, బహుమతి అక్షర, సిల్వర్ మెడల్ మూడవ, బహుమతి ఏ. సింధుజ, బ్రొంజ్ మెడల్స్ సర్టిఫికెట్స్ ప్రిన్సిపల్ ఖయ్యుం, అందజేశాడు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమమే జగనన్న లక్షం..

- 4వ వార్డు కౌన్సిలర్ తబ్రేజ్

నంద్యాల ప్రతినిధి. నవంబర్ 16. జనవాహిని న్యూస్.సంక్షేమమే జగనన్న లక్షం అని 4వ వార్డు కౌన్సిలర్ తబ్రేజ్ పేర్కొన్నారు. గురువారం 4వ వార్డు సచివాలయం లో వైసీపీ కౌన్సిలర్ తబ్రేజ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ కు జగన్ ఎందుకు కావాలంటే (వై ఏపీ నీడ్ జగన్) కార్యక్రమంకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ ఇసాక్ బాషా హజరు అయ్యారు. ముందుగా సచివాలయ కన్వీనర్లు గృహ సారథులు,నాయకులు,కార్యకర్త తో కలిసి 4వ వార్డు సచివాలయంకు చేరుకొని డిబిటి – నాన్ డిబిటి ద్వారా అందిస్తున్న నవరత్నాల పథకాల అమలు సంబంధించిన డిస్ ప్లే బోర్డును ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుండి అనగా 2019 నుండి 2023 వరకు ప్రజలకు అందించిన వివిధ 33 సంక్షేమ పథకాల సహకారం డి.బి.టి. మరియు నాన్ డి.బి.టి ద్వారా రూ.15,32,45,557/– ప్రజలకు అందిన సంక్షేమ ఫలం అన్నారు. జగనన్న అందిస్తున్న పాలనా వ్యత్యాసంను వివరిస్తూ మళ్ళీ ఆంధ్రప్రదేశ్ కు జగన్ ఎందుకు కావాలంటే అనే విషయాన్ని వివరిస్తూ వైకాపా ముఖ్య నాయకులు,సచివాలయ కన్వీనర్లు,గృహ సారథులు,వాలింటర్లతో కలిసి గృహాలను సందర్శించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, సచివాలయ కన్వీనర్లు,గృహ సారథులు,కార్యకర్తలు,వైయస్సార్ అభిమానులు పాల్గొన్నారు.

పాణ్యం లో "నాడు – నేడు" పనుల్లో నాణ్యత లేదు..(SFI)

నంద్యాల ప్రతినిధి. నవంబర్ 16. జనవాహిని న్యూస్.పాణ్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాడు నేడు పనుల పైన ఈరోజు అడిషనల్ డైరెక్టర్ గారికి కాలేజీలో జరుగుతున్నటువంటి నాడు నేడు పనులలో నాణ్యత లేని సిమెంటు,ఇసుక,కంకర, కడ్డీలు ఏర్పాటు చేశారు అని నంద్యాల జిల్లా సహాయ కార్యదర్శి బత్తిని ప్రతాప్ అన్నారు. అయితే ఇప్పటివరకు, జరిగినటువంటి పనులలో విద్యార్థులకు ఫ్యాన్లు లైట్లు సరైనటువంటి టాయిలెట్స్, త్రాగునీరు, అలాగే కమీటి మెంబర్స్ తెలియకుండా, చెక్ బుక్ లు, పాత కమిటీ వారిని విచారణ చేయకుండా తూ తూ మంత్రంగా విచారణ చేసి చెక్ బుక్ లో డబ్బులు పరిమితికి మించి ఎక్స్రా డబ్బులు డ్రా చేసుకొని నాణ్యత లేని పనులు చేపించారు. ఇప్పుడే గోడలు పగుళ్ళు ఇచ్చాయి ఇందులో నాణ్యత లేదు అని ఆరోపించారు. ఈరోజు పాత కమిటీ వారిని ఒకరిని కూడా విచారించకుండా అయన వెళ్లారు, కాలేజీ చుట్టూ ఉన్న షాప్ లను తొలగించాలి, వాచ్ మెన్ ఏర్పాటు చెయాలి, స్పోర్ట్స్ కు పి.ఇ.టీ మాస్టర్ను ఏర్పాటు చేయాలి, ఒకేషనల్ ల్యాబ్స్, బైపిసి, ల్యాబ్స్ లో సరైన పరికరాలు, ఏర్పాటు చేయాలి, నాణ్యత లేని పనులను చేపట్టినటువంటి అధికారి పైన వెంటనే చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ స్టేట్ అడిషనల్ డైరెక్టర్ పి.శ్రీనివాసులు గారికి వినతి పత్రం అందజేశారు. మండల నాయకుడు సతీష్ పాల్గొన్నారు.

గ్రామాలలో బిఆర్ఎస్ కార్యకర్తల హూరా హూరీ ప్రచారం

జనవాహిని న్యూస్ బషీరాబాద్ మండల ప్రతినిధి నవంబర్ 16బషీరాబద్ మండలంలోని గ్రామాలలో బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు హూరా హూరీగా ప్రచారాలు చేస్తున్నారు గెలిచేది బిఆర్ఎస్ పార్టేనాన్ని కాంగ్రెస్ మాయమాటలు నమ్మకండని అన్నారు ఖాశింపూర్ గ్రామం లో యువకులు ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి కి మద్దతుగా ఓటు వేయాలని కోరారు ఇందులో గ్రామ కార్యకర్తలు %ూ%. వీరేశం, భీమ్రావు, యాదప్ప,%ూ%. నర్సింలు, మహిళలకు తమ ఓటు రోహిత్ రెడ్డికే వేయాలని కోరారు బిఆర్ఎస్ తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని మళ్ళీ ఎమ్మెల్యేగా రోహిత్ రెడ్డి కి అవకాశం ఇవ్వలనికోరారు

గ్రామాలలో కాంగ్రెస్ ప్రచారం

జనవాహిని న్యూస్ బషీరాబాద్ మండల ప్రతినిధి నవంబర్ 16
బషీరాబాద్ మండలంలోని హాంక్య నాయక్ తండాలో, జమ్ల నాయక్ తండాలలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం నిర్వహించారు అందులో 6 గ్యారంటీ పథకాలను తండా వాసులకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాము నాయక్,మజీ ఎంపీటీసీ నరేష్ చౌహన్,ప్రేమ్ పవర్,రాము ఫోటో స్టూడియో, పాండు రాథోడ్ తదితరులు పాల్గొన్నారు

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి

జనవాహిని న్యూస్ బషీరాబాద్ మండల ప్రతినిధి నవంబర్ 16
ఈ రోజు జీవన్గి గ్రామంలో వడ్డే హన్మంతు (55)అనారోగ్యంతో మరణించడం జరిగింది ఈ విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి తన కార్యకర్తల ద్వారా 5000 రూపాయలు ఆర్థిక సహాయంను కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది ఇందులో గ్రామ కార్యకర్తలు పాండురంగ గుప్తా, కే నర్సింలు,వై. అంజీలప్ప, పి. భీమప్ప, ఆర్.అంజీలప్ప, టీ.గోపాల్, పి. ప్రభాకర్, పి వీరప్ప, పి.వీరేశం, ఆర్.రవి, టీ.రాజు, ఏ. నర్సింలు, మధు, రాజు, కమలాకర్,వడ్డే నాగప్ప,లక్ష్మయ్య,ఏంకప్ప, తుకారాం, బాలు,తదితరులు పాల్గొన్నారు

అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం

మండల కాంగ్రెస్ అధ్యక్షులు అనంత రెడ్డి

దోమకొండ నవంబర్ 16 (జనవాహిణి) తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని దోమకొండ మండల కేంద్రంలో గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో భాగంగా దోమకొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంత రెడ్డి అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ పరిపాలకులు నిర్లక్ష్యం వలన రాష్ట్రవ్యాప్తంగా ,దోమకొండ మండలంలో కూడా ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని అభివృద్ధిని విస్మరించిందని అందుకే కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యమని బిఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలతో విసిగి చెందారని ప్రజలు

ఇప్పుడు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని ఇందిరమ్మ పాలనలో పేదవారికి ఊరూరా ఇందిరమ్మ ఇండ్లను నిర్మించిందని పదేళ్ల పాలనలో దోమకొండ మండలం లో ఒక పేదవానికి ఒక ఇల్లు నిర్మించలేదని అభివృద్ధి జరగకపోయినా సహజ వనరులు అయిన ఇసుక వండ్రు మట్టి అమ్ముకొని నాయకులు ఆర్థికంగా బాలోపేతమయ్యారని అవినీతి అక్రమాలకు పాల్పడే బిఆర్ఎస్ అభ్యర్థులు ప్రజలను ఓటడిగే నైతిక అర్హత లేదని కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి నియోజకవర్గ అభ్యర్థి రేవంత్ రెడ్డి కి ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాల నీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు పార్టీ శ్రేణులు , తదితరులు వారి వెంట ఉన్నారు

ప్రజాసంక్షేమ సమతుల్యానికి గడప గడపకు మన ప్రభుత్వం... ఎమ్మెల్యే శిల్పారవి రెడ్డి..!

నంద్యాల ప్రతినిధి. నవంబర్ 16. జనవాహిని న్యూస్.
నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 33 వ వార్డు జ్ఞానాపురంలో వార్డు కౌన్సిలర్ ఎద్దు మనోరంజని, వార్డు ఇంచార్జ్ ఎద్దు రవి ఆధ్వర్యంలో 175 వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా వార్డు వైసిపి నాయకులందరూ ఎమ్మెల్యే శిల్పారవి రెడ్డికి గజమాలతో స్వాగతం పలికారు. వైఎస్ఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వార్డులో సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి పెద్ద ఎత్తున జరిగాయని ముఖ్యంగా వృద్ధులు ఒకటవ తేదీ న పింఛన్లు ఇంటి వద్దకే రావడంతో సంతోషం వ్యక్తం చేశారు దాదాపు వార్డులో ఉన్న అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని వార్డులో ఉన్న చిన్న సమస్యలను వార్డు ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు వాటిని అక్కడే ఉన్న అధికారులకు తెలిపి వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూరాష్ట్ర అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రజాధరణ పొందుతున్నదని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు ఏఏ స్థాయిలో , ఏఏ వర్గాలకు, చెందుతున్నాయో, ఏమాత్రం చెందుతున్న అన్న అంశంపై ఆరా తీసి అడిగి తెలుసుకోవడం జరిగిందని. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ సంక్షేమ పథకాలైన నవరత్నాలు తదితర అంశాలు



ప్రజాదరణ పొందుతూ ప్రజల్లో జగన్ పై నమ్మకం కుదిరించుకుంటూ అభివృద్ధి దృష్టిలో పయనిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల అభివృద్ధి కోసం నాడు నేడు కార్యక్రమం అనేక రకాలైన హామీలను నెరవేరుస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. తెలుగుదేశం నాయకులు ఎలక్షన్లు దగ్గరికి రావడంతో ప్రజలకు కల్లి బుల్లి మాటలు చెబుతూ మోసం చేయడానికి సిద్ధమయ్యారని జగనన్న ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక వాటిపైనే దుష్ప్రచారం చేస్తున్నారని, ఎన్ని అబద్ధాలు చెప్పిన ప్రజలు నమ్మే పరిస్థితులలో లేరని ప్రజలు జగనన్న పాలన ను కోరుకుంటున్నారని వచ్చే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ కనుమరుగే సమయం ఆసన్నమైందన్నారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పామ్ షావలి, నంద్యాల పట్టణ అధ్యక్షులు పున్న శేషయ్య, జాకీర్ హుస్సేన్, కౌన్సిలర్స్ మేష చంద్రశేఖర్, కలం భాష, కో ఆప్షన్ సభ్యులు శోభారాణి, సచివాలయ కన్వీనర్ దాల్మిల్ ఆమీర్, సాయిరాం రెడ్డి, వైసిపి నాయకులు లక్ష్మీనారాయణ, కిరణ్ కుమార్, దేవనగర్ బాషా, రహంతుల్లా, పులి ప్రకాష్,అంజి, దండే సుధాకర్,
వార్డు వైసిపి నాయకులు ఎద్దుల ప్రవీణ్ ,ప్రసన్న జీవన్,సంజీవ,పాల్, మరియు సచివాల సిబ్బంది వార్డు వాలంటీర్లు పాల్గొన్నారు.

100 కోట్ల ఆఫర్... తిరస్కరించాను..!

- కెసిఆర్ బెదిరింపులకు భయపడలేదు
- చదువుకొని మూర?ంగా మాట్లాడితే ఎట్లా...
- కాంగ్రెస్ అభ్యర్థి మాజీ మంత్రి గడ్డం
- ప్రసాద్ కుమార్ సంచలన వ్యాఖ్య

వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 16 (జనవాహిని న్యూస్):అసెంబ్లీ ఎన్నికల ప్రచార గడువు దగ్గర పడుతున్న కొలది ప్రత్యర్థులపై వివిధ పార్టీల నాయకులు మాటల తూటలు పేలుస్తున్నారు కేటీఆర్ రోడ్ షోపై మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ ఘాటుగా స్పందించారు .చదువుకున్న మూరు?డు కేటీఆర్ అని వ్యాఖ్యానించారువికారాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి ప్రసాద్ కుమార్ పై మంత్రి కేటీఆర్ వ్యాఖ్యానించడం పట్ల ఆయన పై విధంగా స్పందించారు ద
కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు సోనియా గాంధీ తెలంగాణ ఇవ్వకపోతే కెసిఆర్ కేటీఆర్ కుటుంబం ముఖ్యమంత్రి అయ్యేవారా అని ఘాటుగా వ్యాఖ్యానించారుతెలంగాణ ఇవ్వకుంటే మంత్రి కేటీఆర్ ను అమెరికాలో బాత్రూంలు కడుగుతుంటివి. కేటీఆర్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి భయం లో పడి అబద్ధాలు మాట్లాడుతున్నారని అన్నారు వికారాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రసాద్ గెలుస్తున్నాడు టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆనంద్ ఓడిపోతున్నాడని భయంతో ఈరోజు రోడ్ షోలో పచ్చి అబద్ధాలు మాట్లాడి పోయిండు అన్నారుటిఆర్ఎస్ పార్టీలోకి రమ్మని తనకు 100 కోట్లు మరియు మంత్రి పదవి ఇస్తామని చెప్పినా కూడా నేను టిఆర్ఎస్ లో వెళ్లలేదు అని సంచలన వ్యాఖ్యలు చేశారు కాంగ్రెస్ పార్టీ విడిచి రాను అని చెప్పడం జరిగింది అన్నారుఎన్నికల ప్రచారంలో భాగంగా బంటారం మండలం మంగ్రాస్ పల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన మాజీ మంత్రివర్యులు గడ్డం ప్రసాద్ కుమార్ పై వ్యాఖ్య చేశారుఈరోజు జరిగిన బీఆర్ఎస్ రోడ్ షోలో కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను మాజీమంత్రివర్యులు గడ్డం ప్రసాద్ కుమార్ ఖండించారు

తాండూర్ లో జ్యోస్ మీదున్న జనసేన

- జనసేన అభ్యర్థికి నేమూరి శంకర్ గౌడ్ కు మద్దతు ప్రకటించిన బిజెపి నాయకులు

తాండూర్ నవంబర్ 16 జనవాహిని న్యూస్ :– తాండూర్ అసెంబ్లీ స్థానాన్ని బిజెపి, జనసేన పార్టీలు ఉమ్మడి అభ్యర్థిగా పోటీలో నిలిపిన నేమూరీ శంకర్ గౌడ్ తన నామినేషన్ ను పత్రాన్ని ఎన్నికల అధికారికి సమర్పించిన సంగతి తెలిసిందే. అదేవిధంగా అంటే నామినేషన్ పత్రం ఎన్నికల అధికారులు ఆమోదం తెలపడంతో పాటు గాజు గ్లాస్ గుర్తు సైతం కేటాయించారు. దీంతో తాండూరు అసెంబ్లీ స్థానంలో జనసేన పార్టీకి బిజెపి నాయకులు మద్దతు తెలుపుతారా లేదా అనే బిజెపి అధిష్టానం క్లారిటీ ఇచ్చింది. దీంతో రంగంలోకి దిగిన జిల్లా అధ్యక్షుడు సదానంద రెడ్డి తాండూర్ నియోజకవర్గంలోని బిజెపి సీనియర్ నాయకులతో ప్రత్యేక చర్చలు జరిపిన అనంతరం జనసేన పార్టీ అభ్యర్థి నేమూరీ శంకర్ గౌడ్ కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాండూర్ అసెంబ్లీ స్థానంలో పోటీలో ఉన్న జనసేన పార్టీ అభ్యర్థి శంకర్ గౌడ్ తాండూర్ అసెంబ్లీ స్థానం నుండి విజయం సాధించేందుకు అతి చేరువలో ఉన్నారని చెప్పారు. ప్రభుత్వంపై విసుకు చెందిన నిరుద్యోగులతో పాటు పవన్ కళ్యాణ్ అభిమానులు తాండూర్ నియోజకవర్గంలో అత్యధికంగా ఉన్నారని గుర్తు చేశారు. తాండూర్ నియోజకవర్గ వ్యాప్తంగా పర్యటించి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ముందుకు వెళ్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు యు రమేష్ కుమార్,పట్టణ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, జనసేన నాయకులు రవి పటేల్, రాము, సాయి తేజ,రజనీకాంత్, భద్రేశ్వర్, లలిత , శ్రీలత, కిరణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం వరి ధాన్యం కొనుగోలు చేయాలి

జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 16 (జనవాహిని న్యూస్):ప్రభుత్వం నిర్దేశించిన కనీస మద్దతు ధరకు రైతుల నుండి వరి ధాన్యాన్ని సేకరించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ తన చాంబర్ లో వరి పంటకు కనీసం మద్దతు ధరపై రూపొందించిన గోడ ప్రతి, కరపత్రాలను సంబంధిత శాఖల అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం సేకరణకు చర్యలు చేపట్టాలన్నారు. వానాకాలం (ఖరీఫ్) సీజన్ 'ఏ" గ్రేడ్ ధాన్యం క్వింటాల్ కు 2203 రూపాయలు, సాధారణ రకానికి 2183 రూపాయల చొప్పున మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రైతులు నాణ్యతా ప్రమాణాలకు లోబడి, బాగా ఆరబెట్టిన ధాన్యాన్ని తీసుకువచ్చే విధంగా రైతుల అవగాహన కల్పించాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా కొనుగోలు కేంద్రాలను సమర్ధవంతంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రైస్ మిల్లుల వద్ద కూలీలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో అవసరం మేరకు గన్ని బ్యాగులు, తూకం యంత్రాలు, తేమశాతం యంత్రాలను, టార్పాలిన్ లను సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు. రైతులకు ఇబ్బంది కలగకుండా కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, మరుగుదొడ్లు, షామియానాలు అందుబాటులో ఉంచాలన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున నిబంధనలను పాటిస్తూ ధాన్యం సేకరణ జరగాలని సూచించారు. జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, వ్యవసాయ శాఖ అధికారి గోపాల్, పౌరసరఫరాల అధికారి రాజేశ్వర్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ అలువేలు మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

బి ఎల్ ఓ ద్వారా ఇంటింటికి ఓటర్ స్లిప్పులు

జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి నారాయణరెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 16 (జనవాహిని న్యూస్):బిఎల్ఓల ద్వారా ప్రతి ఇంటికి ఓటర్ స్లిప్పులను అందజేయనున్నట్లు జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి తెలిపారు.జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి, పోలింగ్ ప్రక్రియ, ఓటర్ స్లిప్పుల పంపిణీ, పోస్టల్ బ్యాలెట్, ఎన్నికల బరిలో ఉన్న రాజకీయ పార్టీలు, అభ్యర్థుల వెచ్చిస్తున్న ఖర్చులు తదితర అంశాలపై గురువారం కలెక్టరేట్ లోని తన చాంబర్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని 4 నియోజకవర్గాల ఓటర్ జాబితాలను సంబంధిత రిటర్నింగ్ అధికారులకు పంపించడం జరిగిందన్నారు. 9,60, 376 మంది కి సంబంధించిన ఓటర్ స్లిప్పులను సిద్ధం చేసి బూత్ స్థాయి అధికారుల ద్వారా ఓటర్ స్లిప్పుల పంపిణీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఓటర్ స్లిప్పుల్లో ఓటర్ వివరాలతో పాటు పోలింగ్ కేంద్రం లోకేషన్, ఓటు వేసే విధానంపై సమాచారం పొందుపరచడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఓటర్ స్లిప్ తో పాటు ఓటర్ గైడ్, సి–విజిల్ కరపత్రాన్ని కూడా ప్రతి ఇంటికి అందజేస్తున్నామన్నారు. డబ్బు, మద్యం పంపిణీ లేదా కోడు ఉల్లంఘనకు పాల్పడుతున్నట్లయితే ఫోటో తీసి సి–విజిల్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చునని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఓటరు పోలింగ్ కేంద్రానికి వెళ్లే క్రమంలో ఓటర్ స్లిప్ తో పాటు ప్రభుత్వంచే జారీ చేసిన ఏదైనా గుర్తింపు కార్డును తీసుకొని వెళ్లే విధంగా సూచించాలని కలెక్టర్ తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి బ్యాలెట్ పత్రాలను అందజేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు తాము చేస్తున్న ఖర్చులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు నమోదు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా పత్రికల్లో మూడుసార్లు తమపై నమోదైన కేసుల వివరాలను పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల అభ్యర్థులకు ఉచితంగా ఓటర్ జాబితాను ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఇండిపెండెంట్ అభ్యర్థులు జాబితా ప్రింటింగ్ ఖర్చులను అందించి రిటర్నింగ్ అధికారుల వద్ద ఓటర్ జాబితాలను పొందవచ్చు అని కలెక్టర్ తెలిపారు. పిడబ్ల్యుడి, 80 సంవత్సరాల పైబడిన వృద్ధుల నుండి 150 మంది ఓటర్లు ఇంటినుండే ఓటర్ హక్కును వినియోగించుకొనేందుకు వీలుగా నమోదు చేసుకోవడం జరిగిందని అదేవిధంగా 150 మంది వివిధ శాఖల పని చేసే ఉద్యోగస్తులు పోస్టల్ బ్యాలెట్ నిమిత్తం నమోదు చేసుకోవడం జరిగిందని దీనికి సంబంధించి అన్ని చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో వికారాబాద్, కొడంగల్ , పరిగి నియోజకవర్గంలో రిటర్నింగ్ అధికారులు రాహుల్ శర్మ , లింగ్యా నాయక్, విజయ కుమారి, వివిధ విభాగాల నోడల్ అధికారులు కృష్ణన్, మల్లేశం, సుధారాణి, దీపా రెడ్డి, ఎక్సైజ్ సూపర్ ఇంటెండెంట్ నవీన్ చంద్ర, జడ్పి డిప్యూటీ సీఈవో సుభాషిని తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ కు విచ్చేసిన రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 16 (జనవాహిని న్యూస్):సాధారణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా చేపడుతున్న పనులను పర్యవేక్షించేందుకు రాష్ట్ర సాధారణ, పోలీస్ పరిశీలకులు కలెక్టరేట్ కు విచ్చేశారు. అజయ్ వి. నాయక్ ఐఏఎస్, దీపక్ మిశ్రా ఐపీఎస్ లను పూల గుచ్చాలను అందజేసి జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ సి. నారాయణరెడ్డి , ఎస్పి ఎన్. కోటిరెడ్డి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పరిశీలకులు కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో సమావేశమయ్యారు. జిల్లాలో జరుగుతున్న ఎన్నికల ప్రక్రియ పై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రల్లో ఏర్పాట్లపై వారు ఆరా తీశారు. పోలింగ్ , కౌంటింగ్ కేంద్రాల వద్ద గట్టి నిఘాను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. పోలింగ్, కౌంటింగ్ కేంద్రాల్లోకి ఎట్టి పరిస్థితుల్లోనూ మొబైల్ ఫోన్లను అనుమతించరాదని అధికారులను ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియపై రాష్ట్ర పరిశీలకులు సంతృప్తిని వ్యక్తం చేశారు.రాష్ట్ర పరిశీలకులను స్వాగతించిన వారిలో జిల్లా రిటర్నింగ్ అధికారులు రాహుల్ శర్మ, లింగ్యా నాయక్, విజయ కుమారి, శ్రీనివాసరావు, అసిస్టెంట్ ట్రైని కలెక్టర్ నారాయణ అమిత్, జెడ్పి సీఈవో జానకి రెడ్డి,డిఆర్డిఓ కృష్ణన్, వివిధ విభాగాల నోడల్, జిల్లా అధికారులు వినయ్ కుమార్, అనిల్ కుమార్ , లలిత కుమారి, దీపా రెడ్డి, నవీన్ చంద్ర, రామిరెడ్డి , నిరంజన్ రావు, స్వీప్ నోడల్ అధికారి మల్లేశం తదితర అధికారులు ఉన్నారు.

కెసిఆర్ ఓటమి కోసం దండుపాళ్యం దళం దండయాత్ర...

ఏడాదిలోపు వికారాబాద్ కు కృష్ణ జలాలు

కోడళ్ళ కోసం కొత్త పథకం

మూడోసారి కెసిఆర్ ను ఆశీర్వదించండి

రాష్ట్ర పురపాలక ఐటీ శాఖ మంత్రి కేటీఆర్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 16(జనవాహిని న్యూస్): తెలంగాణ గొంతుకగా ఉన్న ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఓడించడానికి ఢిల్లీ నుంచి దండుపాళ్యం దళం బయలుదేరి రానున్నదని రాష్ట్ర ఐటీ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఆరోపించారు ప్రజా ఆశీర్వాద సభ కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ పట్టణం మర్పల్లి మండల కేంద్రంలో మంత్రి కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు ఈ రోడ్ షో లో మంత్రి కేటీఆర్ తో పాటు మంత్రి మహేందర్ రెడ్డి ఎంపీ రంజిత్ రెడ్డి బి ఆర్ ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుస్థిర పాలన కొనసాగుతుందని దానిని విచ్ఛిన్నం చేయడానికి దండుపాళ్యం దళం 15 మంది సీఎంలు బయలుదేరి తెలంగాణ సీఎం కేసీ ఆర్ ను ఓడించడానికి ప్రయత్నిస్తుందని అన్నారు తెలంగాణ రాష్ట్ర గొంతుకగా ఉన్న కేసీఆర్ ను ఓడిస్తే ప్రజల జుట్టును ఢిల్లీ పెద్దలు నెత్తిన పెట్టుకుంటారని ఆరోపించారు బిజెపి కాంగ్రెస్ పార్టీలో బి పార్టీగా అసత్య ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు 24 గంటలు కరెంటు రైతులకు దండగా అంటూ టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించడం సిగ్గుచేటు అని అన్నారు వ్యవసాయ రంగానికి 3-5 హెచ్పి మోటార్లను ఉపయోగిస్తారని రేవంత్ రెడ్డి మాత్రం 10%ప్రజూ% మోటార్లను వాడాలని సూచించడం ఆయన అజ్ఞానానికి నిదర్శనమైన అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం నీటి కటకట ఉందని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నీటి కష్టం కరెంటు పోత లేకుండా చేసామని అన్నారు కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా తాగునీరు సాగునీరు అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దాని అన్నారు వికారాబాద్ జిల్లాకు ఏడాదిలోపు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి కృష్ణ జలాలను సాగనీటి కోసం అందిస్తామని అన్నారు మొదటి దశ పంపు మహబూబ్నగర్ వరకు వచ్చిందని మరో ఏడాదిలో వికారాబాద్ కృష్ణ జలాలు వస్తాయని అన్నారు కరోనా కారణంగా రాష్ట్ర ఖజానాకు లక్ష కోట్లు ఆదాయం నష్టం వచ్చిన కారణంగా ఈ ప్రాజెక్టును పూర్తి చేయలేదని అన్నారు అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రాజెక్టును నిలుపుదల చేయడానికి కోర్టులో కేసు

వేసిన కారణంగా మరింత జాప్యం జరిగిందని అన్నారు ఓట్ల కోసం కాంగ్రెస్ పార్టీ చెప్పే కల్లబొల్లి కబుర్లు తో ప్రజలు ఆగం కావద్దని కోరారు రైతుల కష్టాలు తీర్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు దేశంలో కాంగ్రెస్ పార్టీ 11 సార్లు అధికారంలో ఉందని అభివృద్ధిని గాలికి వదిలిందని అన్నారు తెలంగాణ ఏర్పడిన తర్వాత బహుజనుల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు తెలియజేశారు అందులో భాగంగా మూడు కొత్త పథకాలను ప్రవేశపెట్టినట్లు తెలియజేశారు కోడళ్ళకి 3000 పెన్షన్ ఆసరా పెన్షన్ కింద 5000 రూపాయలు పెంపు తెల్ల రేషన్ కార్డు పై సన్న బియ్యం సరఫరా వంటి పథకాలను చేపడుతున్నారు చెప్పారు కొత్త రేషన్ కార్డులు పెన్షన్లను మంజూరు చేస్తామని అన్నారు రైతుబంధు కోసం 70 లక్షల మందికి 73 వేల కోట్లు వారి కథల్లో జమ చేశామని అన్నారు 46 లక్షల మందికి పెన్షన్లు 14 లక్షల మందికి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ అందజేసినట్లు తెలియజేశారు కేంద్ర ప్రభుత్వం మోడీ ప్రధాని గ్యాస్ ధర 12 వందలకు పెంచారని డిసెంబర్ తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ గ్యాస్ ధరను 400 కుదించి సరఫరా చేస్తారని అన్నారు 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో స్కాం లు రాబందుల పాలన సాగిందని ఆరోపించారు రాష్ట్రంలో కేంద్రంలో బిజెపి కాంగ్రెస్ మతకాల హాలు సృష్టించిన కరుణంగా 400 మంది బలికావలసి వచ్చిందని అన్నారు కాంగ్రెస్ బిజెపి పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో మత కలహాలు జరుగుతాయని అన్నారు 9 ఏళ్ల సీఎం కేసీఆర్ పాలనలో శాంతి భద్రతలకు భంగం కలగలేదని ఒక్క మతకలహం సంఘటన చోటు చేసుకోలేదని అన్నారు మత రాజకీయం చేసే పార్టీలను చిత్తుగా ఓడించాలని కోరారు మైనార్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం పెద్దపీట వేసిందని అన్నారు గురుకులాలతోపాటు విదేశీ విద్య కోసం ఒక్కొక్కరికి 20 లక్షలు మంజూరు చేసినట్లు తెలియజేశారు దీంతో మైనారిటీ విద్యార్థులు ఉన్నత విద్య విద్య విదేశాల్లో అభ్యసించడానికి అవకాశం కలిగిందని అన్నారు వికారాబాద్ అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ కంకణం కట్టుకున్నారని ఇప్పటికే మెడికల్ కాలేజీ నర్సింగ్ కాలేజీ తో పాటు బ్రిడ్జి నిర్మాణం కోసం 90 కోట్లు మున్సిపల్ అభివృద్ధి కోసం 60 కోట్లు మంజూరు చేశారని అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి తోపాటు మరిపల్లి జెడ్పిటిసి మధుకర్ నరసింహారెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

రాజాంలో సామాజిక జైత్రయాత్ర

- యాత్రలో పెద్ద ఎత్తున యువత, మహిళలు
- 3 వేల బైక్‌లతో యువత ర్యాలీ
- ఘనంగా స్వాగతం పలికిన ప్రజలు
- రాజాం సభకు వేలాదిగా తరలివచ్చిన ప్రజలు

విజయనగరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అందిస్తున్న సుపరిపాలనలో రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభివృద్ధిని ప్రతిబింబిస్తూ వైఎస్సార్‌సీపీ చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర విజయనగరం జిల్లా రాజాంలో ఆ వర్గాల జైత్రయాత్రలా ఘనంగా సాగింది. ఈ యాత్రకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. యువత, మహిళలు యాత్రలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రాజాం మండలం బొద్దాం గ్రామంలో సచివాలయం, రైతు భరోసా కేంద్రాలను యాత్రలో పాల్గొన్న మంత్రులు, ఇతర నేతలు ప్రారంభించారు. అక్కడి నుంచి ప్రధాన రహదారి మీదుగా ప్రారంభమైన యాత్ర రాజాం పట్టణ సమీపంలో కంచరాం తృప్తి రిసార్ట్ వరకూ సాగింది. మధ్యాహ్నం 3.30 గంటలకు రాజాం పట్టణంలోకి ప్రవేశించింది. దాదాపు మూడు వేల మంది బైక్‌ర్యాలీగా బస్సు యాత్ర ముందు సాగారు.
అంబేద్కర్ కూడలిలో సాయంత్రం 4 గంటలకు భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభకు రాజాం, వంగర, సంతకవిటి, రేగిడి మండలాలకు చెందిన వేలాది మంది తరలివచ్చారు. వెనుకబడిన వర్గాలకు సీఎం వైఎస్ జగన్ చేసిన మేలును నేతలు వివరిస్తుంటే చప్పట్లతో స్వాగతించారు. జై జగన్.. జై జై జగన్ అంటూ నినదించారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఆత్మ బంధువు సీఎం జగన్: స్పీకర్ తమ్మినేని సీతారాం రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆత్మ బంధువు అని శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాం చెప్పారు. దేశంలో మరే సీఎంచేయని విధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు అన్ని పదవుల్లో పెద్దపీట వేసి, అనేక పథకాలతో అభివృద్ధి పథంవైపు నడిపిస్తున్నారని చెప్పారు.

అందుకే ఈరోజు సామాజిక సాధికార యాత్రను ఓ జైత్రయాత్ర నిర్వహించుకోగలుగుతున్నామన్నారు. 139 బీసీ సామాజికవర్గాలను గుర్తించి 56 కార్పొరేషన్లను ఏర్పాటు చేశారని, వాటికి చైర్మన్‌లతో పాటు 700 డైరెక్టర్ల పదవులను ఇచ్చి ఆత్మగౌరవాన్ని కాపాడారని వివరించారు.

అది విద్వేష ప్రసంగమే.. ప్రధానిపై చర్య తీసుకోండి: కాంగ్రెస్

న్యూఢిల్లీ: రాజస్తాన్‌లోని బర్మేర్‌లో బుధవారం ఎన్నికల ప్రచారంలో విద్వేష పూరిత ప్రసంగం చేసిన ప్రధాని మోదీపై చర్య తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సంఘం(ఈసీ)ని కోరింది.
కాంగ్రెస్‌కు మరణ శాసనం లిఖించేందుకు కమలం బటన్‌పై నొక్కాలంటూ ఓటర్లకు పిలుపునిచ్చారని కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ తెలిపారు. ప్రధాని అహంకారానికి ప్రజలు తగు గుణపాఠం చెబుతారన్నారు.'కాంగ్రెస్ నేతలను మోదీ ఎంతగా ద్వేషిస్తున్నారో ఆయన ప్రసంగాన్ని చూస్తేనే తెలుస్తుంది. ప్రధానమంత్రి వంటి బాధ్యతాయుత పదవిలో ఉన్న వ్యక్తి ఇటువంటివి మాట్లాడొచ్చా? ఆయన ప్రజాస్వామ్యం గొంతు పిసికేస్తున్నారు. ఇది కచ్చితంగా విద్వేష ప్రసంగమే'అని జైరాం రమేశ్ గురువారం 'ఎక్స్'లో పేర్కొన్నారు. ప్రధానిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘాన్ని కోరారు. బీజేపీ ఎన్నికల గుర్తు కమలం అన్న విషయం తెలిసిందే.

మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌ల్లో నేడే పోలింగ్

భోపాల్/రాయ్‌పూర్: ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల పోరు కీలక దశకు చేరింది. కీలకమైన మధ్యప్రదేశ్‌లో మొత్తం 230 అసెంబ్లీ స్థానాలకు శుక్రవారం ఒకే దశలో పోలింగ్ జరగనుంది. ఛత్తీస్‌గఢ్‌లో మొత్తం 90 సీట్లకు గాను రెండో, తుది దశలో భాగంగా 70 అసెంబ్లీ సీట్లకు కూడా పోలింగ్ జరుగుతుంది. ఆ రాష్ట్రంలో నవంబర్ 7న తొలి దశలో 20 నక్సల్స్ ప్రాబల్య స్థానాల్లో పోలింగ్ ముగియడం తెలిసిందే. అదే తేదీన ఈశాన్య రాష్ట్రం మిజోరంలో మొత్తం 40 స్థానాకలు ఒకే దశలో పోలింగ్ జరిగింది. మరో కీలక రాష్ట్రమైన రాజస్థాన్‌లో నవంబర్ 25న, చివరగా తెలంగాణలో నవంబర్ 30న పోలింగ్ జరగనుంది.

.. సీనియర్ బి.ఆర్.యస్ నాయకులు జెర్రిపేట రామరాజు (బబ్లు) జన్మదినం వేడుకలు ఘనంగా జరిగాయి

అభ్యుదయం. శేరిలింగంపల్లి. నవంబరు 17. మియాపూర్ లో ఏర్పాటు చేసిన బి.ఆర్.యస్ సీనియర్ నాయకులు జెర్రిపెట రామరాజు (బబ్లు) జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏం.ఎ నగర్ శ్రీనివాస్, శ్రీధర్ గౌడ్, తిరుపతి, మోహన్ గౌడ్, చిన్నా, శివ యాదవ్, అడ్డు, గోపాల్ గౌడ్, అవినాష్, సంతు, బి.ఆర్.యస్ కార్యకర్తలు , శ్రేయోభిలాషులు , మిత్రులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

నంద్యాల రవాణా శాఖ అధికారి ఇంట్లో ఏసీబీ సోదాలు..!

నంద్యాల ప్రతినిధి. నవంబర్ 16. జనవాహిని న్యూస్.నంద్యాల జిల్లా రవాణా శాఖ లో ఏవో సువర్ణ కుమారి ఇంట్లో మరియు సోదర ఇళ్ల లో ఏసీబీ అధికారుల తనిఖీలు చేశారు. తొమ్మిది లక్షల నగదు, బంగారు నగలు, డాక్యుమెంట్స్ ముఖ్యమైన పత్రాలను స్వాధీనం చేసుకున్నామని కర్నూలు ఏసీబీ డీఎస్పీ వెంకటాద్రి అన్నారు. ఓవ్యక్తి ఇచ్చి ఫిర్యాదుమేరకు కర్నూలు నగరంలో ధనలక్ష్మినగర్లో నివాసముంటున్న సువర్ణ కుమారి ఇంట్లో కర్నూల్ నగరంలో రెండు ప్రాంతాలు సహా నంద్యాల, బనగానపల్లె, మార్కాపురం, హైదరాబాదు స్నేహితులు, బంధువుల ఇళ్లలో మొత్తం ఆరు చోట్ల ఏకకాలంలో ఆరు బృందాలుగా ఏర్పడి తనిఖీలు చేస్తున్నామని చెప్పారు. తనిఖీలు ఉదయం 6:30 గంటల నుంచి మొదలైనట్లు ఆయన పేర్కొన్నారు. మొత్తం అక్రమ ఆస్తుల విలువను లెక్కించే పనిలో తామున్నామని ఆయన తెలిపారు. ఈ సోదాలు రేపటి వరకు కొనసాగుతాయని చెప్పారు. ఈ తనిఖీల్లో ఏసీబీ సీఐలు తేజేశ్వర రావు, కృష్ణారెడ్డి, కృష్ణయ్య, వంశీనాథ్, ఇంతియాజ్ పలువురు ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రచారంలో దూసుకుపోతున్న శేరిలింగంపల్లి బి.ఆర్.ఎస్ అభ్యర్థి అరేకపూడి గాంధీ సతీమణి

- శేరిలింగంపల్లి లో భారీ మెజారిటీతో గెలిచి గులాబీ జెండా ఎగురవేస్తాం
- ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యే గా గాంధీని అఖండ మెజారిటీతో గెలిపించుకుంటాం కాలనీ వాసులు

అభ్యుదయం. శేరిలింగంపల్లి. నవంబరు 17. మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్ కాలనీ లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఆరెకపూడి గాంధీ సతీమణి అరెకపూడి శ్యామల దేవి, కుమారుడు అరెకపూడి పృథ్వీ గాంధీ, కోడలు భార్గవి, కుమార్తె ప్రణీత గాంధీ. ఈ సందర్భంగా అరెకపూడి శ్యామల దేవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళ పక్షపాతి అని మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని, ఆసరా పింఛన్లు, కల్యాణ లక్ష్మీ షాది ముబారక్, ఒంటరి మహిళల కు పింఛన్లు,కేసీఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా అని, అందరికి సన్న బియ్యం ,అసరా పెన్షన్ల పెంపు,దివ్యాంగుల పెన్షన్ పెంపు,400 రూపాయల గ్యాస్ సిలిండర్ ఇవ్వడం మహిళలకు పెద్ద ఉపశమనం అని, ఆరోగ్య శ్రీ గరిష్ట పరిమితి 15 లక్షల పెంపు చేయడం గొప్ప విషయం అని ,లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు , అర్హులైన పేద మహిళలదరికి ప్రతి నెల 3,000 రూపాయలు జీవన భృతి ని అందించడం గొప్ప విషయం అని ,రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో గెలిస్తే వచ్చే ఐదేండ్ల కాలంలో ప్రజల సంక్షేమం, అభివృద్ధికి ఏం చేయబోతున్నామని పూర్తి ప్రణాళికను వివరించారు . కేసీఆర్ బీమా పేరుతో కొత్త స్కీమ్ అమలు చేసి ప్రజలందరికీ రూ.5 లక్షల చొప్పున కేసీఆర్ బీమా, తెల్ల రేషన్ కార్డుదారులందరికీ సన్నబియ్యం, ఆసరా పింఛన్ కు దశల వారీగా నెలకు రూ.5 వేలకు పెంపు వంటి పలు కీలక హామీలు ప్రకటించిన సీఎం కేసీఆర్ కృతజ్ఞతలు తెలియచేసారు. దళిత బంధు, రైతు బంధు కొనసాగించడం, మైనార్టీల సంక్షేమానికి బడ్జెట్ పెంచడం, మైనార్టీలకు జూ.కాలేజీలను డిగ్రీ కాలేజీలుగా అప్ గ్రేడ్ చేయడం వంటి నిర్ణయాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని శ్యామలదేవి అన్నారు.

సంపాదకీయం

అడుగు దూరంలో ప్రపంచ కప్పు !

నిజంగా ప్రపంచకప్ గెలిచినంత ఆనందంలో దేశ ప్రజలు ఉన్నారు. మనకెప్పుడూ సెమీస్ గండం ఉంటోంది. వరుసగా గత రెండు సెమీస్‌లు న్యూజిలాండ్ చేతిలో ఓటమి చెందడంతో మళ్లీ అదే సీన్ రిపీట్ అవుతుందా అన్న భయం కలిగింది. కానీ రోహిత్ సేన ఉమ్మడి పోరాటం చూస్తే..నిజంగానే కప్పు గెలిచి నంత ఆనందం కలగక మానదు. అంతేనా అంటే..ఈ మ్యాచ్ ఎన్నో రికార్డులను సొంతం చేసుకుంది.

మాటల్లో వర్ణించలేని అద్భుతం జరిగిందనే చెప్పాలి. వాంఖేడ్ స్టేడియంలో కోహ్లీ తన 50వ శతకాన్ని బాదాడు. సచిన్ 49వ సెంచరీని అధిగమించేందుకు ఆయన సమక్షంలోనే ఈ సెంచరీ బాదడం ఓ విశేషం. ఇలా 50 శతకాలతో కోహ్లీ రికార్డు సృష్టించాడు. న్యూజిలాండ్‌పై గెలవడం ద్వారా గత రెండు వరల్డ్ కప్‌ల తలరాతను మార్చారు. బౌలర్ షమీ ఏడు వికెట్లు పడగొట్టి మరో రికార్డు సృష్టించాడు. ఈ మ్యాచ్‌లో కోహ్లీ, శ్రేయస్‌లతో పాటు న్యూజిలాండ్ ఆటగాడు మెకల్స్‌న్ కూడా సెంచరీతో అలరించాడు. ఇలా పరుగుల వదర పారడంతో ప్రేక్షకులు ఎక్కడలేని అనుభూతిని పొందారు. వన్డేల్లో సచిన్ అత్యధిక సెంచరీల రికార్డును బద్దలు కొడుతూ కోహ్లి శిఖరాగ్రంపై రారాజుగా కూర్చున్న తీరు ఓ అద్భుతం!తన ప్రదర్శనపై నెలకొన్న సందేహాలకు బ్యాట్‌తోనే సమాధానమిస్తూ శ్రేయస్ మరో మెరుపు శతకంతో జట్టును తిరుగులేని స్థితికి చేర్చిన వైనం మరో అద్భుతం! తన కసిని ఇంకా పెంచుతూ, బంతిని మరింత పదునెక్కిస్తూ కివీస్ బ్యాటింగ్ ఆర్డర్‌ను ఒంటిచేత్తో కూల్చి.. ఓ వన్డేలో ఏడు వికెట్లు పడగొట్టిన తొలి భారత బౌలర్‌గా షమి రికార్డులకెక్కిన దృశ్యం మహాద్భుతం! ఈ అద్భుతాలన్నీ ఒక్కటైతే.. ఏమవుతుందన్నది రోహిత్ సేన గెలచి చూపింది.



బ్యాటింగ్‌లో కోహ్లి, శ్రేయస్ శతకాలతో చెలరేగిన వేళ.. బంతితో షమి విజృంభించిన తరుణాన.. టీమ్‌ఇండియా సగర్వంగా వన్డే ప్రపంచకప్ తుది పోరులో అడుగుపెట్టింది. ఇక కప్పుకు అడుగు దూరంలో నిలిచింది. మన దేశంలో క్రికెట్ అంటే పిచ్చి. గల్లీ నుంచి ఢిల్లీ దాకా అందరూ క్రికెటర్లే. ఈ ఆటకు ఉన్నంత ఆదరణ మరే క్రీడకు ఉండదు. అలాంటిది వరల్డ్ కప్ మహా సంగ్రామం అంటే మాటలా! వరల్డ్ కప్ సాధించాలని.. విశ్వవిజేతగా నిలవాలని ప్రతి జట్టుకు ఉంటుంది. కానీ, అన్ని జట్లకు ఆ అవకాశం దక్కదు. 48 ఏళ్ల వన్డే ప్రపంచ కప్ చరిత్రలో భారత జట్టు ఇప్పటివరకూనాలుగు సార్లు ఫైనల్స్ చేరింది. అందులో రెండింట విజయం సాధించగా.. మరొక దానిలో రన్నరప్‌తో సరిపెట్టుకుంది. 1983లో తొలిసారి సెమీస్‌కు అర్హత సాధించిన టీమిండియా.. ఫైనల్‌లో వెస్టిండీస్‌ను ఓడించి తొలిసారి ప్రపంచకప్‌ను ముద్దాడింది.

2003లో సెమీస్‌లో కెన్యాపై భారీ విజయాన్ని అందుకున్న భారత జట్టు.. ఫైనల్‌లో మాత్రం ఆస్ట్రేలియా చేతిలో ఓటమి పాలైంది. 2011లో సెమీస్‌లో దాయాది పాకిస్తాన్ ను మట్టికరిపించిన టీమిండియా.. ఫైనల్‌లో శ్రీలంకను ఓడించి రెండోసారి విశ్వవిజేతగా అవతరించింది. ధోనీ సారథ్యంలో ఈ అపూర్వ విజయం అందుకోవడంతో రెండోసారి జగజ్జేతగా నిలిచాం. 12 ఏళ్ల అనంతరం మరోసారి భారత జట్టు వరల్డ్ కప్ ఫైనల్స్‌లో అడుగు పెట్టింది. ఈసారి మన ప్రత్యర్థి ఎవరో గురువారంజరిగే ఆస్ట్రేలియా – దక్షిణాఫ్రికా మ్యాచ్ తో తేలనుంది. ఈ జట్లలో విజయం సాధించిన జట్టే.. మన ఫైనల్ ప్రత్యర్థి కానుంది.అయితే ఈ వవిజయం అంత తేలిగ్గా దక్కలేదు. ప్రతికూల పరిస్థితులు తప్పలేదు. ప్రత్యర్థి సులువుగా తలవంచలేదు. అయినా పోటీ ఉంటేనే కదా మన సత్తా తెలిసేది. సవాలు ఉంటేనే కదా గెలుపు విలువ పెరిగేది. అందుకే ఈ పోరు చిరస్మరణీయంగా ఈ విజయం నిలిచిందనే చెప్పాలి. ఛేజింగ్‌లో న్యూజిలాండ్ ఓ దశలో గెలుపు ఖాయం అన్నరీతిలో చెలరేగి ఆడింది. స్టేడియంలో కూర్చున్న వారికి, టీవీల ముందు అతుక్కున్న వారికి కూడా ముచ్చెమటలు పట్టించారు. మొత్తంగా మాయ జరిగిందన్న రీతిలో షమీ బౌలింగ్ మాయ చేయడంతో కప్పుకు మరొక్క అడుగే మిగిలింది. ఆదివారం అహ్మదాబాద్‌లోనూ గెలిచేస్తే ప్రపంచకప్‌కు మూడో ముద్దు పెట్టొచ్చు! వన్డే ప్రపంచ కప్ 2023లో భారత జట్టు వరుసగా పదో విజయాన్ని అందుకొని.. ఫైనల్‌లో అడుగుపెట్టింది. కప్ కొట్టేందుకు ఒకే ఒక్క అడుగు దూరంలో నిలిచింది. ఇలా బుధవారం వాంఖడే వేదికగా న్యూజిలాండ్‌తో జరిగిన సెమ్గి÷నైల్ పోరులో బ్యాటింగ్‌లో కోహ్లీ, అయ్యర్.. బౌలింగ్‌లో షమీ వీరోచితంగా పోరాడారు. బ్యాటింగ్‌లో అందరూ రాణించినా..

బౌలింగ్‌లో మాత్రం షమీ వీరోచితంగా పోరాడాడు. ఒకానొక సమయంలో కివీస్ కెప్టెన్ కేన్ విలియమ్సన్(69), డారిల్ మిచెల్(134) మ్యాచ్‌ను తమవైపు తిప్పుకునే ప్రయత్నం చేసినా.. షమీ వారిని దెబ్బకొట్టాడు. ఒకే ఓవర్‌లో కేన్ విలియమ్సన్ (69), టామ్ లాథమ్ (0)ను ఔట్ చేసి మ్యాచ్‌ను మలుపుతిప్పాడు. ఆపై కూడా కట్టుదిట్టమైన బంతులేస్తూ న్యూజిలాండ్ బ్యాటర్లను పెవిలియన్ దారి పట్టించాడు. నిజంగా ఇది షమీ షో అని చెప్పాల్సిందే. ఓ వైపు సిరాజ్ పరుగులు భారీగా ఇస్తున్నా.. షమీ మాత్రం తన వంతుగా కంట్రోల్ చేస్తూనే వచ్చాడు. వరుస విరామాల్లో వికెట్లు తీస్తూ భారత శిబిరంలో ఆనందం నింపాడు. ఈసారి జరిగే ఫైనల్ 140 కోట్ల మంది ఆశలకు ప్రతిరూపం రోహిత్ శర్మ సారథ్యంలోని భారతజట్టు ఆ కలను నెరవేరుస్తుందా లేదా అనేది నవంబర్ 19న తేలనుంది. మ్యాచ్ ముగియగానే భారత క్రికెట్ అభిమాను లు వీధుల్లోకి వచ్చి.. జయహో భారత్.. జై భారత్.. అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కొన్నిచోట్ల టపాసులు కాలుస్తూ ఆనందాన్ని పండగగా చేసుకున్నారు. మరోసారి దీపావళి వచ్చిందేమో అన్నట్లుగా దేశం మొత్తం ఆనందంలోకి వెళ్లిపోయింది. అందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఫైనల్స్‌కు చేరిన భారత్ క్రికెట్ జట్టుకు అందరూ శు భాకాంక్షలు చెబుతున్నారు. వీధుల్లో పెద్ద ఎత్తున సంబరాలకు దిగారు కుర్రోళ్లు.. ఈసారి కప్ భారత్ దే అంటూ కేరింతలు కొట్టడం కొసమెరుపు.

ప్రచారంలో మారుతున్న వ్యూహాలు

- కొత్త ఎత్తుగడలతో ముందుకు సాగుతున్న బిఆర్ఎస్
- ప్రముఖులను ఇంటర్వ్యూలు చేస్తున్న కెటిఆర్
- పాజిటివ్ ప్రచారం పొందేలా సరికొత్త ఎత్తుగడలు

హైదరాబాద్,నవంబర్16:ఎన్నికల ప్రచారం దగ్గర పడుతున్న కొద్దీ బిఆర్ఎస్ వ్యూహాలు మారుస్తూ దూసుకుపోతోంది. కెసిఆర్, కేటీఆర్,హరీష్ రావులు ప్రచరాన్ని వేడెక్కిస్తున్నారు. కొత్త తరహా ఇంటర్వ్యూలతో ప్రజల్లో ఆలోచన కలిగేలా చేస్తున్నారు. తమ భావజాలాన్ని ప్రజల అభిప్రాయంగా మార్చుకునే ప్రయత్నంలో ఉన్నారు. ప్రధాన సమస్యలను పక్కన పెట్టి కేవలం కాంగ్రెస్ వల్ల నష్టం జరగుబోతోందన్న భావవ్యాప్తిని పెంచారు. కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదన్నది ప్రధాన ఆరోపణగా తీసుకున్నారు. ధరణి లేకుంటే రైతుబంధు రాదన్న భయాలు కలిగిస్తున్నారు. తెలంగాణ అస్థిరతకు కటు÷-రలు సాగుతున్నాయని, కెసిఆర్ చేతుల్లోనే తెలంగాణ సురక్షితమని ప్రచారం సాగిస్తున్నారు. తాజాగా రాబోయేది మళ్లీ ప్రాంతీయ పార్టీల పెత్తనమేనని, అందులో బిఆర్ఎస్ భాగస్వామ్యం ఉండబోతోందని ప్రకటిస్తున్నారు. మొత్తంగా ఇప్పుడు వ్యూహాలు మారుస్తూ ప్రచారంలో ముందుకు సాగుతున్నారు. కెటిఆర్ గంగవ్వతో ముచ్చట్లు కాగేనే జయప్రకాశ్ నారాయణ్‌తో చర్చ పెట్టి సెటిలర్లు, మేధావుల ఆలోచనలకు దగ్గర చర్చను నడిపారు. ఇకపోతే యువతోల మాత్రం భరోసా నింపలేక పోతున్నారు. బిఆర్ఎస్ ప్రచారం ద్వార చదువుకున్నవారిలో ముఖ్యంగా తెలంగాణ యువతలో బహిరంగ చర్చకు దారితీస్తున్నాయి. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో సిరిసిల్లకు మూడేండ్లలోనే రైలును తీసుకొస్తానని కెటిఆర్ హామీ ఇచ్చాడు. దాని గురించి ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వాన్నిగానీ, రైల్వే మంత్రినిగానీ కలవనేలేదు. అసలు ఆ ముచ్చటనే ఇంతవరకు తియ్యలేదు. ఈ మధ్య వేములవాడ సిట్టింగ్ అభ్యర్థికి సీటును ఇవ్వకూడదని పార్టీ నిర్ణయించినప్పుడు కేటిఆర్ ఆ స్థానం నుంచి పోటీ చేసి, సిరిసిల్ల స్థానాన్ని పద్మశాలి వర్గం వారికి కేటాయిస్తే బాగుండేది. ఇటువంటి కీలక సమయంలోనే రాజకీయ నాయకుల నిజస్వరూపం బయటపడుతుంది. అంటే, బయటికి మాత్రం రాజకీయంగా బీసీలు బలపడాలని అంటారు. కానీ, అటువంటి అవకాశం వచ్చినప్పుడు మాత్రం వారే రాజకీయాలు చేస్తారు. పద్మశాలీలు ఎన్నో సంవత్సరాల నుంచి రాజకీయంగా బలహీనమయ్యారు. కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ఉద్యమానికి చేసిన సేవలకు గుర్తింపుగా, రాష్ట్రంలో పద్మశాలీలు అధికంగా ఉన్న స్థానాలను వారికే కేటాయించాలని కోరుకుంటున్నారు. అయితే, ఎన్నో తరాల నుంచి లఅధికారంలోనున్న అగ్రవర్ణాలవారికి తెలుసు, రాజకీయ బలం నిజానికి ఎంత శక్తిమంతమైనదో. అందుకే వారు బీసీలకు అన్నీ ఇస్తారు. కానీ, రాజకీయ సాధికారత మాత్రం ఇవ్వరు. ఎన్నికల ప్రచారంలో ఎంతో బిజీగా ఉండే కేటీఆర్ ఈ మధ్య పనిగట్టుకొని గంగవ్వ 'మై విలేజ్ షో' టీమ్‌ని పొలాల్లో కలిసి, వారితో సరదాగా మాట్లాడుతూ, చికెన్ వండి, వడ్డించి, తిని వచ్చాడు. రాజకీయాల్లో నూతన ఒరవడి అని, నాయకుడంటే ఇలా పల్లె జనాలతో కలిసిపోవాలని బీఆర్ఎస్ పార్టీ వారు పొగడ్తలతో ముంచెత్తారు. కానీ, కేటీఆర్ ఈ వీడియో చేసే బదులు ఉస్మానియా యూనివర్సిటీకి వెళ్ళి నిరుద్యోగులతో ఇంతే సమయాన్ని వెచ్చించి వారి సమస్యలు అడిగి తెలుసుకొని, ఆత్మహత్యలకు పాల్పడవద్దని భరోసానిస్తే ఎంతో బాగుండేదని నిరుద్యోగులు, యువత భావిస్తున్నారు. మేధావులతో సమాలోచనలు చేసి రోజు రోజుకూ తీవ్రమౌతున్న నిరుద్యోగ సమస్య నుంచి ఎలా బయటపడాలో ఒక సమగ్ర ప్రణాళిక రూపొందించి, బీఆర్ఎస్ మేనిఫెస్టోలో పెట్టించడానికి చొరవ చూపితే ఇంకా బాగుండేదంటున్నారు. తెలంగాణ ఏర్పాటైతే దళితుడే ముఖ్యమంత్రి అని పదే పదే చెప్పిన కేసీఆర్ యావత్ తెలంగాణ సమాజాన్ని, దళిత వర్గాన్ని మోసం చేసి తను ముఖ్యమంత్రిగా, తన కొడుకును మంత్రిగా చేసి అధికారాన్ని అనుభవిస్తున్నాడన్న భావన ఇప్పుడు కాంగ్రెస్ ప్రచారంలో సాగుతోంది. కేంద్రంపై నిందలు వేయడమే కార్యాచరణగా పెట్టుకున్న కేసీఆర్, తెలంగాణను అభివృద్ధిలో ముందుకు నడిపించలేకపోయాడన్న విమర్శలకు సమాధానం చెప్పడం లేదు. . మరోవైపు బీఆర్ఎస్ మళ్ళీ అధికారంలోకి వస్తే టీఎస్పీఎస్సీను కేటీఆర్ ప్రక్షాళన చేస్తాననడం హాస్యాస్పదంగా ఉంది. లక్షల కోట్లు కుమ్మరించి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్ట్ కుంగితే అది చాలా చిన్న విషయం అయినట్టు ఎదురుదాడికి దిగుతున్నారు. తెలంగాణ యువతను పట్టిపీడుస్తున్న నిరుద్యోగ సమస్యను పట్టించుకోకుండా కేవలం తమకు అనుకూలంగా ఉండే విషయాలనే ప్రస్తావిస్తూ ప్రచారంలో ముందుకు సాగుతున్నారు.

బిజెపిలో మరో వికెట్ డౌన్

వికెట్లు పడుతున్నా నింపాదిగా ఆడుతున్న బిజెపి - గెలవాలన్న పట్టుదలా..పరిస్థితికి దూరంగా పార్టీ

హైదరాబాద్,నవంబర్16: దున్నపోతు మీద వానపడ్డట్టుగా బిజెపి పరిస్థితి ఉంది. ఎవరుంటే ఉన్నారు..పోతే పోయారు అన్న రీతిలో ననాయకత్వం ఉంది. ఒక్కో వికెట్ పడుతున్నా నింపాదిగా ఆడుతున్నారు. గెలవాలన్న తపన కానీ, పట్టుదల కానీ బిజెపిలో కనిపించడం లేదు. బండి సంజయ్ అందరినీ కూడగట్టి పార్టీలో చేర్పిస్తే..ఇప్పుడున్న పార్టీ వైఖరి కారణంగా ఒక్కొక్కరే జారుకుంటున్నారు. ఇక బిజెపిలో ఉంటే లాభం లేదని, బిజెపిలో ఉంటూ బిఆర్ఎస్‌కు జై కొట్టలేమని బాహాటంగానే విమర్శి స్తున్నారు. తాజాగాబీజేపీ పార్టీకి విజయశాంతి రాజీనామా చేశారు. తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి రాజీనామా లేఖను పంపించారు. ఆమె తిరిగి తాను వచ్చిన కాంగ్రెస్?పార్టీలో చేరనున్నారు. ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో ఆమెకు టికెట్ దక్కలేదు. కొద్ది రోజుల నుంచి పార్టీ అధికారిక కార్యక్రమాల్లోనూ పాల్గొనడం లేదు. ప్రచారం చేయాలని ఆమెను ఎవరూ అడగడం లేదు. ఉత్సవవిగ్రహం లాగా చూస్తూ ఉండలేక పోయారు. బండి సంజయ్ ను తొలగించి.. కిషన్‌రెడ్డికి బాధ్యతలు అప్పగించినప్పటి నుంచి ఆమె తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. దాదాపు పదేళ్లపాటు బీజేపీలో కొనసాగిన ఆమె 2009లో బయటకు వచ్చి తల్లీ తెలంగాణ పేరు రాజకీయ పార్టీని స్థాపించారు. ఆ తర్వాత బీఆర్ఎస్ అప్పటి టీఆర్ఎస్‌లో విలీనం చేశారు. 2009లోనే మెదక్ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేసి నెగ్గారు. సీఎం కేసీఆర్‌తో విభేదాల వల్ల 2014లో ఆమె కాంగ్రెస్‌లో చేరారు. అదే ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మెదక్ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. నాలుగేళ్ల తర్వాత కాంగ్రెస్‌లో ఆమెకు ఎన్నికల స్టార్ క్యాంపెయినర్, టీపీసీసీకి ఎన్నికల ప్రచార కమిటీ సలహాదారుగా నియమించారు అప్పటి ఏఐసీసీ ప్రెసిడెంట్ రాహుల్ గాంధీ. 2020లో కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన విజయశాంతి.. అదే ఏడాది డిసెంబర్‌లో అమిత్ షా సమక్షంలో బీజేపీలో చేరారు. అయితే బిజెపిలో ఇమిడే పరిస్థితులు లేవని గుర్తించారు. తాజాగా బీజేపీకి రాజీనామా చేసి, మళ్లీ కాంగ్రెస్ గూటికి చేరనున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీసీని ముఖ్యమంత్రిని చేయడమే బీజేపీ లక్ష్యమని తెలంగాణ బీజేపీ చెబుతున్నా అసలు పార్టీలో ఎవరుంటున్నారో..ఎవరు పోతున్నారో కూడా పట్టించుకోవడం లేదు. ప్రధాని నుంచి పార్టీ అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వరకు అంతా బిసి ముఖ్యమంత్రి అన్న నినాదంతో ఉన్నారు. నినాదాలతోనే తెలంగాణలో అధికారం దక్కించుకుంటామన్న భావనలో ఉన్నారు. ఇకపోతే పవన్ కళ్యాణ్ పొత్తు కూడా లాభిస్తుందన్న భావనలో ఉన్నారు. ఎన్డీఏ భాగస్వామిగా తెలంగాణలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రచారం చేస్తారని, బీజేపీ, జనసేన పార్టీ అభ్యర్థుల తరుపున పవన్ కళ్యాణ్ ప్రచారం నిర్వహిస్తారని కిషన్ రెడ్డి తెలిపారు. బీజేపీ అధికారంలోకి రాగానే ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తాం. తపరమైన రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధమని అంబేద్కర్ చెప్పారు. ముస్లింలకు 4శాతం రిజర్వేషన్లను ఎస్సీ, ఎస్టీలకు ఇస్తాం. బీజేపీ అధికారంలోకి రాగానే తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేస్తాం అంటూ ప్రకటనలు చేస్తున్నారు. మొత్తంగా విజయశాంతి బాటలోనే మిగతా వారు కూడా మెల్లగా బిజెపి నుంచి జారుకునే పరిస్థితులు ఉన్నాయి.

జింబాబ్వేలో ట్రక్కు, బస్సు ఢీ 22 మంది మృతి

హరారే: జింబాబ్వేలో ఘోర ప్రమాదం చోటు చేసు కుంది. మంగళవారం రాత్రి హైవేపై ప్రయాణిస్తున్న మిని బస్ అదుపు తప్పి ట్రక్కును ఢీ కొట్టింది. బులావాయో–బిట్ బ్రిడ్జ్ నగరాలను కలుపుతున్న జాతీయ రహదారిపై ఈ ప్రమాదం జరిగింది.దీంతో బస్సులో ప్రయాణిస్తున్న 22 మంది మృతి చెందారు. మరో ఇద్దరు గాయపడ్డారు. వారిని పోలీసులు హుటాహుటిన దవాఖానాకు తరలిం చారు. కొన్నేళ్లుగా జింబాబ్వే ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడు తోంది. పెరిగిన ధరల కారణంగా నిత్యావసరాలను కొనుగోలు చేయడానికీ జనం భయపడుతున్నారు. దీంతో సరిహద్దులు దాటి సౌతాఫ్రికాలో అడుగుపెడుతున్నారు.

వ్యూహాత్మకంగా అడుగు వేసిన కెప్టెన్

శుభ్‌మన్ గిల్‌ను వెనక్కి రప్పించిన రోహిత్
షమీ మాయాజాలంతో గెలుపు చేజిక్కించుకున్న టీమిండియా

ముంబై,నవంబర్16 వరల్డ్ కప్ లో భాగంగా ఇండియన్ ఓపెనర్ శుభమన్ గిల్ అద్భుతంగా ఆడాడు. 66 బంతుల్లో 80 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఓపెనర్ గా వచ్చిన గిల్.. మధ్యలో రిటైర్డ్ హర్ట్ గా వెనుదిరిగాడు. అప్పుడు గిల్ తన వ్యక్తిగత స్కోర్ 79 పరుగుల వద్ద గిల్ కాలి కండరాలు పట్టేయడంతో బ్యాటింగ్ కొనసాగించలేకపోయాడు. దీంతో రిటైర్డ్ హర్ట్‌గా తప్పుకున్నాడు. అతని స్థానంలోశ్రేయాస్ అయ్యర్ క్రీజులోకి వచ్చాడు.అయితే గిల్ మైదానం నుంచి వెనక్కి పిలిచింది కెప్టెన్ రోహిత్ శర్మనే కావడం గమనార్హం. రోహిత్ సంకేతాలు పంపి గిల్‌ను వెనక్కి పిలిపించాడు. ఒకటి నొప్పితో బాధపడుతూ ఆడలేకపోవడం..రెండోది స్కోరును భారీగా పెంచాలన్న వ్యూహంలో రోహిత్ఈ నిర్ణయం తీసుకున్నాడు. అనుకున్నట్లుగానే గిల్ వెనక్కి రావడంతో కోహ్లీ, శ్రేయస్‌లు దంచి కొట్టడంతో భారత్ స్కోరు పరుగులు తీసింది. అయితే కండరాల నొప్పి లేకుంటే గిల్ కూడా శతకం బాదే అవకాశం ఉండేది. గిల్ కాలు కండరాలు పట్టేయడంతో అశ్విన్ తో చెప్పి గిల్‌ను వచ్చేయమని రోహిత్ సంకేతాలు ఇచ్చాడు. దీనికి కారణం కూడా లేకపోలేదు. బ్యాటింగ్ చేయడానికి ఇబ్బందిపడుతున్న గిల్.. కష్టంగా బ్యాటింగ్ కొనసాగిస్తే గాయం అయ్యే ప్రమాదం ఉంది. గిల్ రిటైర్డ్ హార్ట్ అయ్యే సమయానికి టీమిండియా పటిష్ట స్థితిలో ఉందని భావించిన రోహిత్.. ఫైనల్ కు గిల్ ను ఆడించాలనే ఉద్దేశ్యంలో ఎలాంటి రిస్క్ తీసుకోలేదు. గిల్ లాంటి ఫామ్ లో ఉన్న ప్లేయర్ వరల్డ్ కప్గ ÷నైల్ ఆడటం చాలా కీలకం. గిల్ సెంచరీ కన్నా జట్టు ప్రయోజనాలే ముఖ్యం అని భావించి రోహిత్ ఇలా చేసి ఉంటాడని తెలుస్తుంది. ఇక ఈ మ్యాచ్ లో భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 397 పరుగులు చేశారు. కోహ్లీ 117 పరుగులు, అయ్యర్ 105 పరుగులు చేసి సెంచరీల మోత మోగించారు. ఓపెనర్ గిల్ 80 పరుగులు చేయడంతో పాటు మరో ఓపెనర్ రోహిత్ 47 పరుగులు చేసి రాణించారు. చివర్లో రాహుల్ 20 బంతుల్లోనే 39 పరుగులు చేసాడు. ఇలా అంతా రాణించడంతో ముంబయిలోని వాంఖడే స్టేడియం వేదికగా జరిగిన సెమీస్‌లో న్యూజిలాండ్‌పై రోహిత్ సేన 70 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ గెలుపులో మహ్మద్ షమీ కీలక పాత్ర పోషించాడు. తోటి బౌలర్లు వికెట్ల కోసం శ్రమిస్తున్న వేళ.. ఈ ఫాస్ట్ బౌలర్ ఏకంగా 7 వికెట్లు తీశాడు. ఈ మెగా టోర్నీలో అత్యధిక వికెట్లు(23) తీసిన ఆటగాడిగానే కాదు.. ఐసీసీ వన్డే ప్రపంచకప్ చరిత్రలో అత్యంత వేగంగా (17 ఇన్నింగ్స్‌లు) 50 వికెట్లు పడగొట్టిన బౌలర్‌గా షమీ రికార్డు సృష్టించాడు. లీగ్ దశలో రెండు సార్లు 5 వికెట్ల ప్రదర్శనతో అదరగొట్టాడు. షమీ 2013లోనే కెరీర్ ప్రారంభించినా.. ఆటగాడిగా అతడికి దక్కాల్సినంత కీర్తి లభించలేదు. ప్రతిభ లేక కాదు.. జహీర్ ఖాన్.. ఇషాంత్ శర్మ వంటి దిగ్గజాల చాటున మరుగునపడి పోయాడు. ఆ తర్వాత బుమ్రా రావడంతో మరో సారి అతడి నీడలోనే ఉండిపోవాల్సి వచ్చింది. భారత్ తరపున వన్డేల్లో అత్యధిక శాతం (33) వికెట్లు క్లీన్ బౌల్డ్‌లుగా సాధించిన ఆటగాడు షమినే. వసీం అక్రమ్ (35?) షోయబ్ అక్తర్ (34) మాత్రమే కెరీర్‌లో అత్యధిక శాతం బౌల్డ్‌లు చేశారు.

కార్తీకంలో అంతా భక్తి భావమే

అయ్యప్ప దీక్షాపరులకు ప్రత్యేక సమయం

శ్రీశైలం,నవంబర్16: కార్తీకమాసం వచ్చిదంటే ఓ పక్క శివాలయాలు కిటకిటలాడతాయి. ప్రత్యేక పూజలతో వైష్ణవాలయాల్లో కూడా సందడి నెలకొంది. ఇదే మాసంలో అయ్యప్ప దీక్షలకు ప్రత్యేకం కావడంతో .. దేశవ్యాప్తంగా స్వామియే శరణం అయ్యప్ప అంటూ...మారుమ్రోగుతోంది. అయ్యప్ప దీక్షాధారులు దీక్షలకు దిగుతున్నారు. దీక్షతో ఆరోగ్యం.. ఆధ్యాత్మికత చేకూరుతాయని స్వాములు అంటున్నారు. కేరళ రాష్ట్రంలో ప్రారంభమైన అయ్యప్ప దీక్ష నేడు దక్షిణ భారతదేశమంతటా విస్తరించింది. అన్ని ప్రాంతాల కంటే తెలుగు రాష్ట్రాల్లోనే అయ్యప్ప దీక్ష తీసుకున్న వారు కఠిన నియమాలు ఆచరిస్తూ దీక్షా కాలాన్ని పరిపూర్ణం గావిస్తారనే మంచి పేరుంది.అయ్యప్ప దీక్ష మతసామరస్యానికి ప్రతీక. కులం, మతం, చిన్న, పెద్దా తేడా లేకుండా ప్రతి వ్యక్తిని దైవ స్వరూపంగా భావించడ మే దీక్ష పరమార్థం. దీని ద్వారా ఆధ్యాత్మిక చింతన పెరగడమే కాకుండా దురలవాట్లకు దూరమై, సంపూర్ణ ఆరోగ్యం, క్రమశిక్షణతో కూడిన జీవన విధానం అలవడుతుంది. అయ్యప్ప మండల దీక్షతో ఆధ్యాత్మిక చింతన తో పాటు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుంది. శాస్త్రీ య పద్ధతుల ప్రకారం పురాతన కాలం నుంచి కొన్ని రకాలైన వ్యాధులకు ఆయుర్వేద చికిత్స చేయడానికి, యోగ సాధనకు మండల కాలం అంటే41 రోజులు ప్రామాణికంగా వాడుతున్నారు. చన్నీటి స్నానం, ఒక్క పూట భోజనం, దేవతా రాధన వంటి అలవాట్లు మనిషి జీవితంపై చక్క టి ప్రభావం చూపుతాయి. ముఖ్యంగా ఉద యం, సాయంత్రాలలో చన్నీటి శిర స్నానాలు చేయడం వల్ల మెదడులోని సున్నిత నరాలు స్పందించి సునిశిత శక్తి, ఏకాగ్రత, ఉత్తేజం కలగడమే కాకుండా శరీరంలోని వేడి కూడా సమతుల్యమవుతుంది. నుదుటిపై చందనం, కుంకుమ, విభూతి ధరించడం వల్ల భృగు మధ్య భాగంలోని అతి సున్నిత నరాలకు చల్ల దనాన్ని ఇవ్వడమే గాక గంధం సువాసన మానసిక ప్రశాంతతనిస్తుంది. వనమూలికల తో తయారయ్యే విభూతి యాంటీబాక్టీరియల్ గా పనిచేసి వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుం ది.

మీకు అలాంటి కాల్స్ వస్తున్నాయా?

యూజర్లకు ట్రాయ్ హెచ్చరికలు

న్యూఢిల్లీ: మోసపూరిత కాల్స్‌పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని టెలికం నియంత్రణ సంస్థ (ట్రాయ్) హెచ్చరించింది. 'కొన్ని కంపెనీలు/ ఏజెన్సీలు/వ్యక్తులు ట్రాయ్ నుండి కాల్ చేస్తున్నామని, అలాగే సందేశాలు పంపుతూ ప్రజలను/కస్టమర్లను మోసగి స్తున్నట్టు ట్రాయ్ దృష్టికి వచ్చింది.
కాలర్లు నంబర్లను డిస్‌కనెక్ట్ చేస్తామని బెదిరిస్తారు. ఆధార్ నంబర్లను సిమ్ కార్డ్స్ పొందేందుకు ఉపయోగించారని, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు అట్టి సిమ్‌లను ఉపయోగిస్తున్నారని కస్టమర్లను తప్పుదోవ పట్టిస్తున్నారు. మొబైల్ నంబర్ డిస్‌కనెక్ట్ కాకుండా ఉండాలంటే స్క్రైప్ వీడియో కాల్ చేయాల్సిందిగా కస్టమర్‌కు వారు సూచిస్తున్నారు.(ట్రాయ్ నుండి

వచ్చినట్లు చెప్పుకునే అటువంటి కాల్ లేదా సందేశాన్ని మోసపూరితంగా పరిగణించాలి. అలాంటి కాల్స్ చట్టవిరుద్ధం' అని ట్రాయ్ స్పష్టం చేసింది.

మ్యూచువల్ ఫండ్స్‌లో సిప్ చేయాలనుకుంటున్నారా? మంచి రాబడి అందించే టిప్స్..

ఈ రోజుల్లో జీతాలపై మాత్రమే ఆధారపడి జీవనంకొనసాగించడం సాధ్యం కాదు. పొదుపు చేయడం, పెట్టుబడి పెట్టడం చాలా ముఖ్యం. భవిష్యత్తు అవసరాలు తీర్చే స్థాయిలో రిటర్న్స్ అందుకునేందుకు సిస్టమేటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (%ూ్ర%) ద్వారా మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టడం మంచిది.

సిప్ ద్వారా మంత్లీ లేదా క్వార్టర్లీ స్థిరమైన మొత్తాన్ని క్రమం తప్పకుండా ఇన్వెస్ట్ చేయవచ్చు. కాలక్రమేణా పెట్టుబడి ఖర్చులను విస్తరించవచ్చు, మార్కెట్ హెచ్చు తగ్గుల ప్రభావాన్ని తగ్గించవచ్చు. క్రమం తప్పకుండా కొంత మొత్తాన్ని ఇన్వెస్ట్ చేసి, పెద్ద మొత్తంలో సంపదను సృష్టించవచ్చు. అయితే మ్యూచువల్ ఫండ్స్‌లో రిటర్న్స్ పెంచుకునేందుకు అవసరమైన సూచనల గురించి తెలుసుకుందాం.

లి లక్ష్యాలు, రిస్క్ తీసుకునే సామర్థ్యం, ఇన్వెస్ట్‌మెంట్ హోరిజోన్‌కు అనుగుణంగా మ్యూచువల్ ఫండ్ ఎంచుకోండి.

లి కాంపౌండింగ్ బెనిఫిట్ పొందడానికి % జర్నీ ముందుగానే ప్రారంభించండి. ఎర్నింగ్స్ కాలక్రమేణా ఎక్కువ ఆదాయాలను అందిస్తాయి. 20 ఏళ్లలో లేదా 30 ఏళ్ల ప్రారంభంలో సిప్ స్టార్ట్ చేస్తే పెద్ద మొత్తంలో సంపదను పొందవచ్చు.

లి ఫిక్స్‌డ్ అమౌంట్‌ని క్రమం తప్పకుండా పెట్టుబడి పెట్టండి. క్రమశిక్షణతో ఇన్వెస్ట్ చేసి, రుపీ కాస్ట్ యావరేజింగ్ నుంచి ప్రయోజనం పొందండి. ఈ స్ట్రాటజీతో ధరలు తక్కువగా ఉన్నప్పుడు ఎక్కువ యూనిట్లను, ధరలు ఎక్కువగా ఉన్నప్పుడు తక్కువ యూనిట్లను కొనుగోలు చేయండి.

లి మ్యూచువల్ ఫండ్స్‌తోపాటు ఈక్విటీ, డెట్, గోల్డ్, రియల్ ఎస్టేట్ వంటి ఇతర ఫండ్స్‌లో కూడా ఇన్వెస్ట్ చేసి రిస్క్‌ను విస్తరించండి. డైవర్సిఫికేషన్ పెట్టుబడి ప్రయాణంలో రిస్క్, రివార్డ్‌ని బ్యాలెన్స్ చేస్తుంది.

లి సిప్ పోర్ట్‌ఫోలియో పనితీరును క్రమం తప్పకుండా చెక్ చేయండి. అవసరమైతే సర్దుబాట్లు చేయండి.

లక్ష్యాలకు అనుగుణంగా మెరుగైన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంటుంది. ఆదాయం పెరిగే కొద్దీ %ూ్ర% చేసే అమౌంట్‌ని క్రమంగా పెంచండి. ఇలా చేయడం వల్ల సంపద సృష్టి వేగవంతం అవుతుంది. ఆర్థిక లక్ష్యాలలో వెనుకబడి ఉండకుండా చేస్తుంది. మ్యూచువల్ ఫండ్స్‌ని ఎంచుకునేటప్పుడు ఇన్వెస్ట్‌మెంట్ హోరిజోన్ (ఎంతకాలం పాటు పెట్టుబడులు పెట్టాలని ప్లాన్ చేస్తున్నారు) పరిగణించండి. సిప్‌లు సాధారణంగా లాంగ్ టర్మ్‌లో మెరుగైన ఫలితాలు అందిస్తాయి.

మార్కెట్ పరిస్థితులకు తగినట్లు నిర్ణయాలు తీసుకోవాలి. తొందరపడి నిర్ణయాలు తీసుకోకూడదు. రెగ్యులర్ ఇన్వెస్ట్‌మెంట్‌లపై మాత్రమే దృష్టి పెట్టండి.

లి ఎక్స్‌పెన్స్ రేషియో, కమీషన్ల గురించి తెలుసుకోండి. హైయర్ ఎక్స్‌పెన్స్ రేషియో అంటే ఎక్కువ ఫీజులు చెల్లించాలి. ఇవి కాల క్రమేణా రాబడిని తగ్గించేస్తాయి.

లి %ూ్ర% రిటర్న్ కాలిక్యులేటర్‌ని ఉపయోగించి, కాంట్రిబ్యూషన్స్, ఫండ్స్ రకం, రిటర్న్స్ వంటి వివరాలు ఎంటర్ చేసి ఎంత ఆదాయం రావచ్చో అంచనా వేయండి. ఇది ఆర్థిక లక్ష్యాలను నిర్దేశించుకోవడంలో ఉపయోగపడుతుంది.

భారత్‌లో లాంచ్‌కు ముందే రూ.10 కోట్ల కారు కొన్న చెన్నై వాసి - ఫోటోలు వైరల్

: ఎలక్ట్రిక్ కార్ల వినియోగం రోజురోజుకి పెరిగిపోతున్న తరుణంలో బ్రిటీష్ లగ్జరీ కార్ల తయారీ సంస్థ 'రోల్స్ రాయిస్' 'స్పెక్టర్' పేరుతో ఓ ఎలక్ట్రిక్ కారుని ఆవిష్కరించింది.కంపెనీ ఈ కారుని భారతీయ మార్కెట్లో అధికారికంగా విడుదల చేయకముందే ఫస్ట్ డెలివరీ ప్రారంభించింది. దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు ఈ కథనంలో తెలుసుకుందాం.రోల్స్ రాయిస్ స్పెక్టర్ ఎలక్ట్రిక్ కారుని..

సంస్థ చెన్నైకి చెందిన భాష్యం కన్‌స్ట్రక్షన్స్‌కు చెందిన భాష్యం 'యువరాజ్'కు డెలివరీ చేసింది. దీనికి సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సుమారు రూ. 10 కోట్లు ఖరీదైన ఈ కారుని కొన్న మొదటి భారతీయ కస్టమర్‌గా రికార్డ్ క్రియేట్ చేశారు.రోల్స్ రాయిస్ స్పెక్టర్ దాని మునుపటి మోడల్ కార్లకంటే చాలా భిన్నంగా ఉంటుంది. డీఆర్ఎల్?లతో కూడిన ఎల్ఈడీ హెడ్‌లైట్స్, స్టైలిష్ ఎల్ఈడీ టైల్‌లైట్స్ వంటి వాటితో పాటు.. షార్ప్ స్లాంటెడ్ రూఫ్ డిజైన్ పొందుతుంది. సైడ్ ప్రొఫైల్‌లో 23 ఇంచెస్ అల్లాయ్ వీల్స్ ఉన్నాయి.ఫీచర్స్ పరంగా అద్భుతంగా ఉన్న ఈ కారు కొత్త 'స్పిరిట్' సాఫ్ట్‌వేర్ ప్లాట్‌ఫారమ్‌తో కూడిన ఫుల్లీ డిజిటల్ డ్రైవర్ డిస్‌ప్లే పొందుతుంది. ఇది కనెక్టెడ్ కార్ టెక్నాలజీకి సపోర్ట్ చేస్తుంది.

డ్యాష్‌బోర్డ్ ప్యానెల్ 'స్పెక్టర్' నేమ్‌ప్లేట్‌తో చాలా ప్రకాశవంతంగా ఉంటుంది. దీని చుట్టూ దాదాపు 5,500 స్టార్స్ లాంటి ఇల్యూమినేషన్‌లు ఉన్నాయి.పవర్, 900 న్యూటన్ మీటర్ టార్క్ ప్రొడ్యూస్ చేస్తుంది. ఇది ఒక ఫుల్ ఛార్జ్‌తో గరిష్టంగా 520 కిమీ రేంజ్ అందిస్తుందని కంపెనీ ధ్రువీకరించింది. సుమారు 3 టన్నుల బరువున్న ఈ కారు కేవలం 4.5 సెకన్లలో గంటకు 0 నుంచి 100 కిమీ వరకు వేగవంతం అవుతుంది.

ఇదేమి బ్యాటింగ్ రా బాబు..

అందుకే 'చోకర్స్' ట్యాగ్ లైన్

వరల్డ్ క్రికెట్‌లో 'చోకర్స్' అంటే మనకు టక్కున దక్షిణాఫ్రికానే గుర్తుకు వస్తుంది. ఎందుకంటే కీలకమైన మ్యాచ్‌లలో చేతులెత్తేసే నైజం సౌతాఫ్రికాది.అందుకే ప్రోటీస్ జట్టును చోకర్స్ అని పిలుస్తుంటారు. వరల్డ్‌కప్ నాకౌట్ మ్యాచ్‌ల్లో ఒత్తిడికి చిత్తు అవుతుందన్న మాటను మరోసారి దక్షిణాఫ్రికా నిజం చేసంది. వన్డే వరల్డ్‌కప్-2023లో ఈడెన్‌గార్డెన్స్ వేదికగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న రెండో సెమీఫైనల్లో సౌతాఫ్రికా బ్యాటర్లు దారుణ ప్రదర్శన కనబరుస్తున్నారు.ఆసీస్ బౌలర్ల ధాటికి సఫారీలు విలవిల్లాడుతున్నారు. కేవలం 24 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి దక్షిణాఫ్రికా పీకల్లోతు కష్టాల్లో పడింది. తొలి పవర్‌లో ప్లేలో అయితే సౌతాఫ్రికా కేవలం 18 పరుగులు మాత్రమే చేసింది. లీగ్ మ్యాచ్‌ల్లో తొలుత బ్యాటింగ్ చేసినప్పుడు మెరుపులు మెరిపించిన దక్షిణాఫ్రికా.. సెమీస్‌లో మాత్రం కంగారుల ముందు తలవంచింది. ఆసీస్ పేసర్లు మిచెల్ స్టార్క్, హాజిల్‌వుడ్ తలా రెండు వికెట్లు పడగొట్టి దక్షిణాఫ్రికాను కోలుకోలేని దెబ్బకొట్టారు. 14 ఓవర్లు ముగిసే సరికి దక్షిణాఫ్రికా 4 వికెట్లు కోల్పోయి కేవలం 44 పరుగులు మాత్రమే చేసింది. ఈ ఏడాది వరల్డ్‌కప్ లీగ్ మ్యాచ్‌ల్లో దుమ్మురేపిన సౌతాఫ్రికా.. కీలకమైన సెమీస్‌లో మాత్రం చేతులెత్తేసింది.

ఇంగ్లండ్ విధ్వంసకర ఆటగాడు కీలక నిర్ణయం..

ఇంగ్లండ్ విధ్వంసకర ఆటగాడు హ్యారీ బ్రూక్ కీలక నిర్ణయం తీసుకున్నాడు. బిగ్ బాష్ లీగ్-2023 సీజన్ నుంచి బ్రూక్ వైదొలిగాడు. తన జాతీయ జట్టు విధుల కారణంగా బ్రూక్ ఈ నిర్ణయం తీసుకున్నాడు.

బిగ్ బాష్ లీగ్‌లో మెల్‌బోర్న్ స్టార్స్‌కు బ్రూక్ ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. అయితే ఇంగ్లండ్ జట్టు ఈ ఏడాది డిసెంబర్‌లో వైట్‌బాల్ సిరీస్‌ల కోసం వెస్టిండీస్‌లో పర్యటించనుంది.

ఈ కరేబియన్ టూర్‌లో భాగంగా ఆతిథ్య విండీస్‌తో మూడు వన్డేలు, ఐదు టీ20ల సిరీస్‌లో ఇంగ్లండ్ తలపడనుంది. ఈ రెండు సిరీస్‌లకు వెర్వేరు ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు తమ జట్లను ప్రకటించింది. అయితే ఈ రెండు జట్లలోను హ్యారీ బ్రూక్ సభ్యునిగా ఉన్నాడు.

ఈ క్రమంలో రాబోయే బిగ్ బాష్ లీగ్ సీజన్‌కు దూరంగా ఉండాలని అతడు నిర్ణయించుకున్నాడు. బిగ్ బాష్ లీగ్-2023 డిసెంబర్ 7 నుంచి ప్రారంభం కానుంది. అదే

విధంగా ఇంగ్లండ్ కరేబియన్ టూర్ డిసెంబర్ 3న మొదలు కానుంది. వెస్టిండీస్ పర్యటన ముగిసినంతరం ఇం?గ్లీష్ జట్టు ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ఆడేందుకు భారత గడ్డపై అడుగుపెట్టనుంది. వచ్చే ఏడాది జనవరిలో భారత్-ఇంగ్లండ్ టెస్టు సిరీస్ జరగనుంది.

వన్డే వరల్డ్‌కప్-2023లో సౌతాఫ్రికా కెప్టెన్ తెంబా బవుమా బ్యాటింగ్ వైఫల్యం కొనసాగుతోంది. ఇప్పటి వరకు ఆడిన ఏడు ఇన్నింగ్స్‌లో కలిపి కేవలం 145 పరుగులు చేశాడు ఈ ఓపెనింగ్ బ్యాటర్.తాజాగా కీలక సెమీ ఫైనల్లో డకౌట్ అయ్యాడు. దీంతో అతడిపై విమర్శల వర్షం కురుస్తోంది.
కాగా భారత్ వేదికగా ప్రపంచకప్ టోర్నీలో ఆరంభం నుంచి అదరగొట్టింది సౌతాఫ్రికా.

శ్రీలంకపై భారీ విజయంతో ఈవెంట్‌ను ఆరంభించిన సఫారీ జట్టు.. లీగ్ దశలో తొమ్మిదింట ఏడు విజయాలు సాధించింది. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, బంగ్లాదేశ్, న్యూజిలాండ్ జట్లను చిత్తుగా ఓడించిన సఫారీలు భారీగా రన్‌రేటు మెరుగపరుచుకున్నారు.
లీగ్ దశలో ఏడు విజయాలతో సెమీస్‌కు పాకిస్తాన్‌పై ఒక్క వికెట్ తేడాతో గట్టెక్కిన ప్రొటీస్ జట్టు.. అనూహ్యంగా నెదర్లాండ్స్ చేతిలో ఓడిపోయింది. ఆ తర్వాత టీమిండియా చేతిలో ఏంకగా 243 పరుగుల తేడాతో మట్టికరిచింది.

కెప్టెన్‌గా ఇప్పటివరకు హిట్టే! బ్యాటర్‌గా మాత్రం ఫట్టు.. ఇలా అయితే ఎలా?

ఇక అఫ్గనిస్తాన్‌పై విజయంతో లీగ్ దశను ముగించి పాయింట్ల పట్టికలో రెండో స్థానానికి చేరుకుంది. క్వింటన్ డికాక్, ఎయిడెన్ మార్కరమ్, హెన్రిచ్ క్లాసెన్, మార్కో జాన్సెన్, కగిసో రబడ వంటి కీలక ప్లేయర్లు అత్యుత్తమంగా రాణించడంతో సౌతాఫ్రికా మరోసారి సెమీస్‌లో అడుగుపెట్టగలిగింది.

కెప్టెన్‌గా ఇలా హిట్టయినప్పటికీ బ్యాటర్‌గా మాత్రం పేలవ ప్రదర్శన కనబరిచాడు తెంబా బవుమా.

హరోంహరలో దేవి పాత్ర విడుదల

పవర్ ఆఫ్ సుబ్రమణ్యం నవంబర్ 22న విడుదల కానుంది. అంతకంటే ముందు సుధీర్ బాబు పాన్ ఇండియా చిత్రం 'హరోం హర' మేకర్స్ ప్రధాన పాత్రలను పరిచయం చేస్తున్నారు. 'సెహరి' ఫేమ్ జ్ఞానసాగర్ ద్వారక ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండగా, ఎస్ఎస్సి పతాకంపై సుమంత్ జి నాయుడు ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. తాజాగా ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తున్న మాళవిక శర్మ ను దేవి గా పరిచయం చేస్తూ మేకర్స్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ని విడుదల చేశారు. ఈ ఫస్ట్ లుక్ పోస్టర్‌లో మాళవిక చీరలో అందంగా, సాంప్రదాయకంగా ఆకట్టుకుంటోంది. ఆమె లార్డ్ సుబ్రహ్మణ్య స్వామి ముందు నిలబడి చిరునవ్వుతో కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ ఫస్ట్ లుక్ పిక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ సినిమాలో సునీల్ కీలక పాత్ర పోషిస్తుండగా

ఇటీవలే ఆయన క్యారెక్టర్ పోస్టర్‌ను విడుదల చేశారు. చిత్తూరు జిల్లా కుప్పంలో 1989 నాటి నేపథ్యంలో సాగే 'హరోం హర' కథలో సుధీర్ బాబు కుప్పం యాసలో డైలాగులు పలకనున్నారు. ప్రముఖ సాంకేతిక నిపుణులు ఈ చిత్రానికి పని చేస్తున్నారు. అరవింద్ విశ్వనాథన్ సినిమా సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. చైతన్ భరద్వాజ్ సంగీతం సమకూరుస్తున్నారు. ది రివోల్ట్.. అనేది 'హరోం హర' ట్యాగ్ లైన్. ఇది సుధీర్ బాబు కెరీర్‌లో హై బడ్జెట్ మూవీగా రూపొందుతోంది. ఈ మూవీ తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది.

సంక్రాంతి బరిలో పలు సినిమాలు

గుంటూరు కారం సహా పలు సినిమాల విడుదల

ప్రతి సంక్రాంతి పండుగ సినీ పరిశ్రమలో చాలా ముఖ్యమైనది. ఆ రోజునే చాలామంది నిర్మాతలు తమ సినిమాలను థియేటర్లలో విడుదల చేసి తమ తమ అదృష్టాలను పరీక్షించుకుంటూ ఉంటారు. ఈ క్రమంలో 2024 సంక్రాంతికి కూడా ఒకటి కాదు రెండు కాదు ఏకంగా డజన్ సినిమాల వరకు విడుదలకు సిద్ధమయ్యాయి. మళ్లీ ఇందులోనూ అందరూ పెద్ద స్టార్లు, బడా సంస్థల నుంచి భారీ బడ్జెట్‌తో వస్తున్నవే కావడం విశేషం. ముఖ్యంగా మహేశ్‌బాబు గుంటూరుకారం, రజనీకాంత్ లాల్ సలామ్, నాగార్జున నా సామిరంగా, వెంకటేశ్ సైంధవ్, విజయ్ దేవరకొండ ఫ్యామిలీ స్టార్, రవితేజ ఈగల్, ప్రశాంత్ వర్మ హనుమాన్, సుందర్ సీ అరణ్మై4 ,శివకార్తికేయన్అయలాన్(ం÷ూజ్గీ÷జీజీని) , ధనుష్ కెప్టెన్ మిల్లర్ (అజూబిజీతిని ఓత్గి÷గ్ ÷స), విజయ్ సేతుపతి హ్యాపీ క్రిస్మస్ వంటి సినిమాలు ఈ సంక్రాంతికి విడుదల చేయనున్నట్లు ఇప్పటికే మేకర్స్ ప్రకటించి ప్రమోషన్స్ కూడా ప్రారంభించారు. అయితే ఎన్నడూ లేని విధంగా 10,12 సినిమాలు పొంగల్ రిలీజ్‌కు సిద్ధం అవుతుండడంతో మేకర్స్, సినీ అభిమానుల్లో కాస్త కలవరం మొదలైంది. ఇన్ని సినిమాలు విడుదలైతే వాటికి థియేటర్లు దొరకడం, కలెక్షన్లు కావడం చాలా కష్టం అయ్యే పరిస్థితులు ఉండడంతో ఈ రేసులో నుంచి ఎవరైనా తప్పుకుంటారా లేదా అనే చర్చలు మొదలయ్యాయి. ఇందులో ఈగల్, హనుమాన్ సినిమాలు వాయిదా వేసుకుంటున్నారారని సోషల్ మీడియాలో వార్తలు వచ్చినా సదరు నిర్మాతలు ఖండించి మేము వెనకడుగు వేసేదే లేదని సినిమాను తప్పకుండా విడుదల చేస్తామంటూ ప్రకటించారు. నా సామిరంగా విషయం తెలియాల్సి ఉంది. ఈక్రమంలో తాజాగా దిల్ రాజు నిర్మాతగా పరశురాం దర్శకత్వంలో విజయ్ దేవరకొండ,, మృణాల్ జంటగా రూపొందుతున్న ఫ్యామిలీ స్టార్ సినిమా విడుదలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సినిమాలో ఇంకా చిత్రీకరించాల్సిన సన్నివేశాలు అమెరికా వీసా సమస్యలు ఎ ఈ చిత్రాన్ని ఫ్రిభ్రవరి18న రి చేయాలని చూస్తున్నట్లు వార్త వస్తున్నాయి.

మొన్న రష్మిక .. నేడు కాజల్

లకాజోల్ డీఫేక్ వీడియోతో ఆకతాయల అల్లరి నేషనల్ క్రష్ రష్మిక మందన్నా పై ఓ మార్ఫింగ్ వీడియోను క్రియేట్ చేసి ఆకతాయిలు ఇబ్బందిపెట్టిన విషయం తెలిసిందే. అయితే ఈ ఘటన మరువకముందే మరో స్టార్ నటిని ఆకతాయిలు టార్గెట్ చేశారు. బాలీవుడ్ నటి కాజోల్ పై ఓ డీప్ ఫేక్ వీడియో క్రియేట్ అయ్యింది. కాజోల్ ఫేస్‌ను వాడుకుని ఫేక్ వీడియో సృష్టించారు ఆకతాయిలు. ఇందులో కాజోల్ మార్ఫింగ్ ముఖంతో ఉన్న ఆమె దుస్తులు మార్చుకున్నట్లు ఉంది. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. కాగా దీనిపై నెటిజన్లు, కాజోల్ అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇది ఫేక్ వీడియో అని.. దీనిని నమ్మొద్దంటూ పోస్టులు పెడుతున్నారు. రష్మిక మందన్నా సంబంధించిన ఓ డీప్‌ఫేక్ వీడియో వైరల్ అయిన విషయం తెలిసిందే. జారా పటేల్‌అనే ఓ సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్‌కి సంబంధించిన వీడియోకి రష్మిక ముఖాన్ని మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో అదికాస్తా వైరల్‌గా మారింది. ఇక దీనిపై నెటిజన్లు, రష్మిక అభిమానులే కాదు పలువురు స్టార్స్ కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. అమితాబ్ బచ్చన్ మొదలుకుని, విజయ్ దేవరకొండ,నాగ చైతన్య, సాయి ధరమ్ తేజ్, మృణాల్ ఠాకూర్ ఇలా టాలీవుడ్ ప్రముఖులు అందరూ కూడా రష్మికకు మద్దతుగా నిలిచారు. దీనిపై వెంటనే యాక్షన్ తీసుకోవాలని డిమాండ్ చేశారు.

టైగర్-3 కి మంచి రెస్పాన్స్‌ఖుషీలో సల్మాన్ ఖాన్

ఎలా ఉంటుందో తెలిసిందే. ఇదే జోనర్‌లో వచ్చిన టైగర్ 3 మరోసారి ఈ క్రేజ్‌ను బాక్సాఫీస్‌ను రుచి చూపించింది. మనీశ్ శర్మ దర్శకత్వంలో సల్మాన్ ఖాన్ హీరోగా నటించిన చిత్రం టైగర్ 3. కత్రినాకైఫ్ ఫీ మేల్ లీడ్ రోల్ పోషించిన టైగర్ 3 దీపావళి కానుకగా నవంబర్ 12న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైంది.భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం ఆ అంచనాలకు ఏ మాత్రం తగ్గకుండా సక్సెస్‌ఫుల్‌గా స్మీనింగ్ అవుతూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిల్తుస్తోంది. టైగర్ 3 ఇప్పటివరకు గ్లోబల్ బాక్సాఫీస్ వద్ద రూ.271.50 కోట్లు వసూళ్లు రాబట్టింది. వీటిలో ఇండియా నుంచి రూ.180.50 కోట్లకు పైగా.. ఓవర్సీస్ నుంచి 59.50 కోట్లకుపైగా వసూళ్లు రాబట్టింది. సినిమాకు అద్భుతమైన రెస్పాన్స్ వస్తోన్న నేపథ్యంలో ప్రేక్షకులు, అభిమాన లోకానికి ధన్యవాదాలు తెలియజేశాడు సల్మాన్ ఖాన్. టైగర్ 3కి ప్రేక్షకులు, అభిమానుల నుండి వచ్చిన స్పందన పట్ల చాలా ఆనందంగా ఉంది. ప్రేక్షకులు టైగర్ 3 చిత్రానికి అద్భుతమైన ఓపెనింగ్స్ అందించారు. టైగర్ ఫ్రాంచైజీ మూడో భాగం కూడా విజయవంతమైన కథను అందిస్తున్నందుకు నేను చాలా సంతోషంగా ఉన్నానంటూ తన ఎక్జయిట్‌మెంట్ తెలియజేశాడు సల్లూభాయ్. మరి రానున్న రోజుల్లో టైగర్ 3 నిర్మాతలకు ఇంకెన్ని వసూళ్లు తెచ్చి పెడుతుందనేది చూడాలంటున్నారు సినీ జనాలు. ఇప్పటికే టైగర్ 3 విషయమేంటంటే సల్లూభాయ్ కెరీర్‌లో రూ.100 కోట్ల గ్రాస్ సాధించిన 17వ సినిమాగా నిలిచింది. దీంతో ఏ ఇండియన్ స్టార్ హీరో నమోదు చేయని అత్యంత అరుదైన రికార్డును నెలకొల్పి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగ్రా నిలుస్తున్నాడు సల్లూభాయ్. హిందీ, తమిళం, తెలుగు భాషల్లో గ్రాండ్‌గా విడుదలైన టైగర్ 3లో అశుతోష్ రాణా, అనుప్రియా గోయెంకా, రిద్ధి డోగ్రా, అంగద్ బేడి కీలక పాత్రల్లో నటించారు. టైగర్ ఫ్రాంచైజీలో ఏక్తా టైగర్, టైగర్ జిందా హై తర్వాత వస్తున్న సినిమా కావడం, అంచనాలకు టైగర్3 ఏ మాత్రం తగ్గకపోవడంతో అభిమానులు సంబురాలు చేసుకుంటున్నారు. ఉన్నాయి. టైగర్ 3 ఐమాక్స్ ఫార్మాట్‌లో కూడా విడుదలైంది. యశ్ రాజ్ ఫిలిమ్స్ బ్యానర్‌పై ఆదిత్యా చోప్రా తెరకెక్కించిన ఈ చిత్రానికి ప్రీతమ్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించాడు.

మైనేమ్ ఈజ్ జ్యోతి గా హన్సిక

'దే శముదురు' సినిమాతో తెలుగు చిత్రసీమలో అరంగేట్రం చేసిన హన్సిక అతి తక్కువ సమయంలోనే అగ్రకథానాయికగా గుర్తింపు సొంతం చేసుకుంది. పలు సూపర్ హిట్ చిత్రాల్లో హీరోయిన్‌గా నటించిన ఆమె కథానాయికగా నటిస్తున్న లేడీ ఓరియెంటెడ్ చిత్రం 'మై నేమ్ ఈజ్ శృతి' శ్రీనివాస్ ఓంకార్ దర్శకత్వంలో వైష్ణవి ఆర్ట్స్ పతాకంపై బురుగు రమ్య ప్రభాకర్ నిర్మించారు. నవంబర్ 17న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోన్న సందర్భంగా.. హీరోయిన్ హన్సిక ఈ సినిమా గురించి ఆసక్తికర విషయాలు చెప్పకొచ్చారు. మేకిన్ మాఫియా ముప్పును స్పృశించే డార్క్ థ్రిల్లర్ చిత్రమిది. ఈ నేపథ్యంలో సినిమా చేయడం ఇదే తొలిసారి. నా పాత్ర ఇందులో ఓ ట్రాప్‌లో పడుతుంది. శృతి యాడ్ ఏజెన్సీలో పనిచేస్తోంది. ఆమె పాత్ర ఒక పోరాట యోధురాలులాగా ఉంటుంది. ఆత్మవిశ్వాసం ఎక్కువ. దేనికీ వెనకడుగు వేయదు. ఎలాంటి అడ్డంకులు వచ్చినా వాటిని దాటుకుంటూ వెళు ్తంది. అలాంటి శృతికి ఓ భయంకరమైన, అధిగమించలేదని సమస్య ఎదురవుతుంది? దాని నుండి శృతి ఎలా బయటపడింది అనేదే ఈ చిత్ర కాన్సెప్ట్. వ్యక్తిగతంగా నాకు ఇలాంటి చిత్రాలంటే ఇష్టం. మా అమ్మ డెర్మటాలజిస్ట్. ఈ సినిమా చేసే క్రమంలో నిజంగా స్కిన్ మాఫియా ఉందా? అని అమ్మను అడిగాను. తను కూడా ఎక్కడో ఇలాంటి ఘటన జరిగినట్లు చదివానని చెప్పింది. ఈ మాఫియా ద్వారా సామాన్యుడి జీవితంలో చీకటి వ్యాపిస్తుంది. ఈ సినిమా కోసం దర్శకుడు శ్రీనివాస్ ఓంకార్ పరిశోధన చేస్తున్న సమయంలో కొన్ని అనుకోని సంఘటనలను ఫేస్ చేశారు. ఇటువంటి సున్నితమైన అంశాన్ని టచ్ చేస్తూ.. సినిమా చేయడం సవాలుతో కూడుకున్న అంశం. ఊహించని ట్విస్ట్‌లతో.. చూస్తున్న ప్రతి ఒక్కరికీ థ్రిల్ ఇస్తుందీ సినిమా. ఇలాంటి థ్రిల్లర్ స్పేస్‌లో భాగమైనందుకు చాలా హ్యాపీగా అనిపించింది. ్గ÷నైల్ అవుట్‌పుట్‌తో చూసి చాలా హ్యాపీ. సాంకేతికంగానూ ఈ సినిమా అందరికీ నచ్చుతుంది. బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ హైలెట్‌గా ఉంటుంది. ఈ ఫ్యామిలీ, ఫ్రెండ్లీ థ్రిల్లర్ ప్రతి కుటుంబాన్ని కదిలిస్తుంది. కొన్ని ప్రశ్నలను లేవనెత్తుతుంది. నేను ఇండస్ట్రీ కి వచ్చి 20 ఏళ్ళు అవుతుంది. ఇప్పటికి 50 చిత్రాల్లో నటించగా, ఇంకా భిన్నమైన పత్రాలు చేయాలనుంది. ప్రతి పాత్రను డ్రీం రోల్ గానే భావిస్తా. ప్రస్తుతం తమిళ చిత్రాలతో చాలా బిజీగా ఉన్నాను.. అందుకే నా తెలుగు ఫిల్మోగ్రఫీలో కొంత గ్యాప్ వచ్చింది. నా కెరీర్ విషయంలో ఎప్పుడూ బాధపడలేదు. అవకాశాలు ఉన్నా, లేకున్నా.. నేనిప్పుడూ ఇలానే ఉన్నాను. నటన పరంగా మాత్రం నేనింకా సంతృప్తి చెందలేదనే చెబుతాను.. ఇంకా ఎన్నో గొప్ప పాత్రలు చేయాలని ఉంది. నా కెరీర్ ప్రారంభంలో అల్లు అర్జున్, ప్రభాస్‌తో కలిసి పనిచేసినందుకు నేను గర్వపడుతున్నానని పేర్కొంది